


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




*జనం భయం జగన్‌కు పట్టుకుంది!*

6

# జీఈ కారిడార్‌గా ఏపీ!



సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ సమీక్షలో సీఎం చంద్రబాబు

- *పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరిస్తోంది*
- *భవిష్యత్ మొత్తం ఇక గ్రీన్ ఎనర్జీదే..*
- *స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయండి*
- *రెన్యూవబుల్ ఎనర్జీలో ఖర్చు తగ్గింపే కీలకం*
- *వినియోగదారులపై టారిఫ్ భారం వేయొద్దు*
- *ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అన్వేషించండి*
- *సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి*
- *'విద్యుత్' సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం*

గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా పరిస్థితి, ప్రాజెక్టులు, పెట్టుబడులు, కరెంట్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనన్నారు. ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి.. ప్రజలకు ఆ ప్రయోజనాలు అందించాలన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతంమేర పెరిగే అవకాశముందన్న సీఎం.. అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఏఐలాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలన్నారు.

- వివరాలు 2 లో..

# అప్రమత్తం!

- వరద ప్రవాహాన్ని అంచనా వేసి ప్రజలకు చెప్పాలి
- భారీ వర్షాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



- వివరాలు 3 లో..



టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

## పదవుల నిరాశవద్దు!

కష్టించిన అందరికీ ఫలితముంటుంది: లోకేష్

- వివరాలు 3 లో..



రాష్ట్రానికి భారీ వర్షాల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్

## రైతులపట్ల జాగ్రత్త!

సేద్యం అధికారులకు మంత్రి అచ్చెన్న ఆదేశాలు

- వివరాలు 4 లో..

కొత్త జిల్లాలు, పేర్లు మార్పు

# పరిశీలిస్తాం

- *జిల్లాల పునర్విభజనపై మంత్రుల భేటీ*
- *29, 30 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో పర్యటనలు*
- *ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు*
- *సెప్టెంబరు 15 నాటికి సీఎంకు తుది నివేదిక*
- *రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్*



5

జిల్లాల పునర్విభజనపై వినతులు స్వీకరిస్తున్న మంత్రుల బృందం


"వైయస్ హయాం నుంచీ పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనం జగన్‌లో కనిపిస్తోంది. ఆయన వైఖరి ఎలాంటిదో ప్రజలకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పులివెందులలో నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితినుంచి జెడ్పీటీసీ ఉప ఎన్నికకు 11మంది పోటీ చేయగలిగే పరిస్థితి కనిపించింది. రెండు పోలింగ్ బూత్‌లలో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా? శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారు"

# స్వేచ్ఛగా.. ధైర్యంగా..

- పులివెందుల అరాచకంనుంచి ప్రజలు బయటపడ్డారు
- ఎన్నికలు జరిగిన విధానమే అందుకు ఉదాహరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యాఖ్య

2

*టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు*





అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## వైద్యసేవ.. లాభాపేక్ష కాదు

క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపనలో బాలకృష్ణ

- వివరాలు 4 లో..

## తొలి అడుగు..

# సూపర్ సక్సెస్

- 1.2 కోట్ల ఇళ్లకు చేరుకోగలిగాం..
- ప్రశాంత పాలనంటూ ప్రజల ఫీడ్‌బ్యాక్
- సూపర్ సిక్స్ హామీలు 90శాతం అమలు
- కార్యకర్తల పనితీరుపైనా రిపోర్టు అందింది
- కష్టపడినవాళ్లకు నామినేటెడ్ పోస్టులు దక్కాయి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి

3



## శ్రీశైలానికి భారీగా వరద

- ఏడు గేట్లు ఎత్తి నీరు విడుదల
- ప్రకాశం బ్యారేజీకి వరద పోటు



6

చైతన్యరథం

# జీఈ కారిడార్‌గా ఏపీ!

- పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరిస్తోంది
- భవిష్యత్ మొత్తం ఇక గ్రీన్ ఎనర్జీదే..
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయండి
- రెన్యూవబుల్ ఎనర్జీలో ఖర్చు తగ్గింపే కీలకం
- వినియోగదారులపై టారిఫ్ భారం వేయొద్దు
- ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అన్వేషించండి
- సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- 'విద్యుత్' సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైన మిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధ వారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె విజయా నంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజర య్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని సీఎం సూచించారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతంమేర పెరిగే అవకాశముందన్న సీఎం.. అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందు కు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్‌ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు తగ్గించాలి

రాష్ట్రంలో 9 శాతంగావున్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని, అందుకు వీలుగా ఫీడర్లను సమర్ధంగా నిర్వహించటంతోపాటు ఆయా కేటగిరీల వారీ విభజించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను స్థానికంగానే వినియోగించుకునేలా చేయటం ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను అధిగమించే ఆస్కారం ఉంటుందని సీఎం సూచించారు. ట్రాన్స్‌మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్ధంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలును గణనీయంగా తగ్గించాలని సీఎం అధికారులకు పునరుద్ఘాటించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.8 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి-ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు నివేదించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్‌కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోలును తగ్గించేందుకు పవర్ స్వాపింగ్‌లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు.

### విద్యుదుత్పత్తి వ్యయం తగ్గాలి

విద్యుదుత్పత్తి వ్యయంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటుచేస్తే పెద్ద మొత్తంలో విద్యుదుత్పత్తి సాధ్యమని.. తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్‌కు రూ.5-6 మేర ఖర్చవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ సాధించేందుకు అవకాశం ఉందన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్‌నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

### సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి


రాష్ట్రంలో పీఎం- సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతోపాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సాప్ మన మిత్ర ద్వారా అందించాలని ఆదేశించారు.

ఏపీ జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్రనుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లోవోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాతపడిన విద్యుత్ లైన్లను కూడా ఏఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సీఎం సూచించారు. దీనికోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సీఎం సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# స్వేచ్ఛగా.. ధైర్యంగా..

- పులివెందుల అరాచకంనుంచి ప్రజలు బయటపడ్డారు
- ఎన్నికలు జరిగిన విధానమే అందుకు ఉదాహరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యాఖ్య







మంగళగిరి (చైతన్య రథం): పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకంనుంచి బయటపడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలను ప్రస్తావించారు. మీడియా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిస్తూ.. "వైయస్ హయాం నుంచీ పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనం జగన్‌లో కనిపిస్తోంది. ఆయన వైఖరి ఎలాంటిదో ప్రజలకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పులివెందులలో నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితినుంచి జెడ్పీటీసీ ఉప ఎన్నికకు 11మంది పోటీ చేయగలిగే పరిస్థితి కనిపించింది. రెండు పోలింగ్ బూత్‌లలో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా? శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# భారీ వర్షాలు.. అప్రమత్తం!

## వరద ప్రవాహాన్ని అంచనా వేసి ప్రజలకు చెప్పాలి - భారీ వర్షాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్యరథం) రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా అత్యవసర సమీక్షకు హాజరయ్యారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో వాగులు, వంకలనుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ.. దిగువనున్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నట్టు చెప్పారు. కాల్వలకు 5 వేల క్యూసెక్కులమేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజీకి దిగువనున్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

### వరద నీటిని సద్వినియోగం చేయండి

ఎగువనుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీ చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృథాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్ధ నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్దఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణ పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు-వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

### గండ్లు పడకుండా గట్లు పటిష్టపర్చాలి

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్‌లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్‌లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.



# పదవుల నిరాశవద్దు!

### కష్టించిన అందరికీ ఫలితముంటుంది: లోకేష్

అమరావతి (చైతన్య రథం): నామినేటెడ్ పదవులు రానివారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో అందరికీ న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌కు విచ్చేసిన మంత్రి లోకేష్.. ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకుని మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పులివెందులలో 45 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని.. దీన్ని చూసి వైకాపా ఓర్వలేకపోతోందని ఎద్దేవా చేశారు. రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరతామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపట్ల ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని మంత్రి లోకేష్ ధైర్యం చెప్పారు.

### అర్జీలు స్వీకరించిన లోకేష్



రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలను కలుసుకున్నారు. నేటి సాయంత్రం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన మంత్రి నారా లోకేష్ ప్రజలను నేరుగా కలుసుకుని వారినుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. నారా లోకేష్ స్వయంగా కలుసుకుని సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ప్రజలు ఆనందంతో వెనుదిరిగారు.

# తొలి అడుగు.. సూపర్ సక్సెస్

- 1.2 కోట్ల ఇళ్లకు చేరుకోగలిగాం..
- ప్రశాంత పాలనంటూ ప్రజల ఫీడ్‌బ్యాక్
- సూపర్ సిక్స్ హామీలు 90శాతం అమలు
- కార్యకర్తల పనితీరుపైనా రిపోర్టు అందింది
- కష్టపడినవాళ్లకు నామినేటెడ్ పోస్టులు దక్కాయి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి



మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పిలుపు మేరకు నిర్వహించిన 'సుపారిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం దిగ్విజయంగా సాగిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంనుంచి బుధవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనపై 40 రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో 1.08 లక్షలమంది కార్యకర్తల ద్వారా 1.2కోట్ల ఇళ్లకు చేరుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ప్రజలు పొందిన లబ్ధిని వివరిస్తూ.. ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రశాంత పాలన సాగుతోందన్న సంతోషం ప్రజలనుంచి వ్యక్తమైందని అధ్యక్షుడు పల్లా వెల్లడించారు. టెక్నాలజీని వినియోగించి జియో ట్యాగింగ్ ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షించామన్నారు. దీనివల్ల కార్యకర్తల పనితీరును సమర్థవంతంగా అంచనా వేయగలిగామని, ప్రజలు గత ప్రభుత్వ పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందులు, వాలంటీర్ల అరాచకాలు, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన వంటి అంశాలూ తమ దృష్టికి వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నారని, నిజమైన ప్రజాస్వామ్య పాలనలో ఉన్నట్టు ప్రజలు ఫీడ్‌బ్యాక్ ఇస్తున్నారని పల్లా వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో 70 శాతం ఇప్పటికే అమలు చేసిందని పల్లా స్పష్టం చేశారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్న 'స్త్రీశక్తి'తో.. ఇది 90 శాతానికి చేరుకుంటుందని స్పష్టం చేశారు. పెన్షన్ రూ.1000 పెంచి ప్రతినెలా 1న పంపిణీ చేయడంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమంపై మాత్రమే దృష్టిపెట్టి అభివృద్ధిని విస్మరించారని, కానీ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చూస్తోందని పునరుద్ఘాటించారు. సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనల ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలు పెద్దఎత్తున తరలి వస్తున్నాయని పల్లా శ్రీనివాస్ వివరించారు.

పార్టీ కష్టకాలంలో నిలబడిన వారికి నామినేటెడ్ పదవులు (ఏఎంసీలు, దేవాలయాల కమిటీలు వంటివి) పదవులు కల్పించామని, ఇది కేవలం సిఫార్సుల ఆధారంగా కాకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారిని గుర్తించి ఇచ్చామన్నారు. పార్టీ సభ్యత్వంలో ఉన్న ఇన్స్యూరెన్స్ ద్వారా ప్రమాదవశాత్తూ మరణించిన 400మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల వంతున ఇప్పటివరకు రూ.20 కోట్లు అందచేసినట్టు వెల్లడించారు. దేశంలో ఏ పార్టీ ఇవ్వని ఇన్స్యూరెన్స్ తమ పార్టీ కార్యకర్తలకు అందిస్తున్నామని పల్లా పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కార్యకర్తలకు అండగా ఉంటామని, 2029 లక్ష్యంగా రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎమ్మెల్యే శుక్ర, శనివారాలలో నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ప్రజలనుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులను (గ్రీవెన్స్) పీజీఆర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పర్యవేక్షిస్తున్నట్టు పల్లా స్పష్టం చేశారు. గత పది నెలల్లో వచ్చిన 6 లక్షల ఫిర్యాదులలో ఎక్కువ భాగం రెవెన్యూ సమస్యలేనని, మంత్రి నారా లోకేష్ గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థను మరింత మెరుగుపర్చడానికి చర్యలు తీసుకొంటున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఈ ఏడాది రూ.400 కోట్లు విడుదల చేశామని, గత ప్రభుత్వ హయాంలో ఇది రూ.50 కోట్లు కూడా దాటలేదని టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# వైద్య సేవ.. లాభాపేక్ష కాదు

**తక్కువ ఖర్చుతో క్యాన్సర్‌కు వైద్యం అందిస్తున్నాం - నా తల్లి ఆకాంక్షమేరకే చిత్తశుద్ధితో వైద్య సేవ - క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపనలో ఎమ్మెల్యే బాలకృష్ణ**





అమరావతి (చైతన్య రథం): హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్.. రాజధాని అమరావతిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. ఇందుకు సంబంధించిన భూమిపూజను తుళ్లూరు సమీపంలో బుధవారం ఉదయం సంస్థ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిర్వహించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ.. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనులు చేపట్టామన్నారు. ఇవాళ పండగ వాతావరణంలో పనులు ప్రారంభించినట్టు బాలకృష్ణ వివరించారు. “క్యాన్సర్ ఆసుపత్రి లాభాపేక్ష కోసం కాదు. దాతల సహకారంతో ఆసుపత్రి నడుస్తోంది. రోగులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు వచ్చాయి. అత్యుత్తమ క్యాన్సర్ ఆసుపత్రిగా దేశంలో మంచి పేరు తెచ్చుకుంది. అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించాలని మా తల్లి బసవతారకం కోరిక. ఆమె కోరిక మేరకు అత్యున్నత వైద్యం అందిస్తున్నాం. అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మొదటి విడత పనులు 2028నాటికి పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం” అని బాలకృష్ణ వెల్లడించారు.

**రెండు దశల్లో నిర్మాణం..**

రాజధానిలో 21 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న క్యాన్సర్ కేర్ క్యాంపస్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనతోపాటు.. రోగుల సంరక్షణకు ఎక్స్‌లెన్సీ సెంటర్ అందుబాటులోకి తెస్తారు. తొలి దశలో 500 పడకల సామర్థ్యంతో విస్తృత శ్రేణి ఆంకాలజీ సేవలు అందిస్తారు. రూ.750 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు, అధునాతన పరికరాలు సమకూరుస్తారు. వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర ప్రక్రియలకు ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్ ఏర్పాటుచేసి.. 2028 నాటికి శస్త్రచికిత్సలు ప్రారంభించాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల స్థాయి వెయ్యికి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాల ఏర్పాటు, క్లిష్టమైన, అధునాతన క్యాన్సర్ కేసులకు ప్రాంతీయ రిఫరల్ కేంద్రంగా దీనిని తీర్చిదిద్దనున్నారు.



# రైతులకు అందుబాటులో ఉండండి

**- వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశం - వర్షాల పరిస్థితిపై అధికారులతో టెలీకాన్ఫరెన్స్**

అమరావతి (చైతన్యరథం): అల్పపీడనం ప్రభావంతో రేపు అక్కడక్కడ చెదురుమదురు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అల్లూరి, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు సంభవిస్తే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వర్ష ప్రభావ ప్రాంత రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి అచ్చెన్న ఆదేశించారు. అల్పపీడనం రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని.. ఆదివారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా పర్యవేక్షించాలని, పంటలు ముంపునకు గురవ్వకుండా, జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# రేపు ‘స్త్రీశక్తి’కి శ్రీకారం

**- సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను పర్యవేక్షించి జెసీ ఇలక్కియ**



విజయవాడ (చైతన్య రథం) మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామనే హామీమేరకు కూటమి ప్రభుత్వం 2025 ఆగస్టు 15నుంచి ‘స్త్రీ శక్తి’ పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఆగస్టు 15 శుక్రవారం సాయంత్రం పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ సిటీ టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ‘స్త్రీశక్తి’కి శ్రీకారం చుడతారు. కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అధికారులతో సమీక్షించారు. ప్రాంగణానికి ముఖ్యమంత్రి వచ్చే మార్గంలో ఏవిధమైన ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ట్రాఫిక్ క్లియరెన్స్ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన పోలీసు బందోబస్తు చర్యలను ఉన్నతాధికారులతో చర్చించారు. వేలమంది పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్‌లోని సిటీ టెర్మినల్‌కు వస్తారని, వారికి కావలసిన త్రాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ ప్రజలకు ఏవిధమైన అడ్డంకులు కలగకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నగరంలో ట్రాఫిక్ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, బస్సులకు ఏవిధమైన అంతరాయం కలగకుండా సజావుగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యేవరకూ ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న.. తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదికవద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. పబ్లిక్ గ్యాలరీ తదితర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. సీఎం ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్ల్యూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్‌వై దానం, ఆర్టీసీ ఈడీ జీ విజయరత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ నాన్ క్యాడర్ ఎస్సీ టి శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి పవన్‌కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జనార్దన్‌రెడ్డిని కలిసిన సహచర మంత్రులు



అమరావతి (చైతన్యరథం): సచివాలయంలోని 5వ బ్లాక్ ఆర్ అండ్‌బీ కార్యాలయంలో బుధవారం రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని సహచర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ సుపరిపాలన, ఏడాది కాలంలో రాష్ట్రానికి పెద్దఎత్తున వస్తున్న పెట్టుబడులుపై చర్చించారు.

# హైకోర్టు న్యాయమూర్తులుగా నలుగురు ప్రమాణస్వీకారం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో నలుగురు అదనపు న్యాయమూర్తులు బుధవారం ప్రమాణం చేశారు. హైకోర్టులో ఇప్పటివరకూ అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి), జస్టిస్ సుమతి జగడం, జస్టిస్ న్యాపతి విజయ్‌లను న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వారితో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారీవర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు - సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి - హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశం

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో అల్ప పీడనం నేప థ్యంలో భారీ వర్షాలు కురు స్తుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. హెూం మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి.జయ లక్ష్మి, డైరెక్టర్ ప్రఖర్‌జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అల్పపీడన ప్రభావంతో గురువా రం కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల్లో కం ట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి లోని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచిం చారు. వర్ష ప్రభావ ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేం దుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశిం చారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని, ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగ్స్, పడిన చెట్లను వెంటనే తొలగించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద ప్రవాహం చేరుతోంది. ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 3,19,133 క్యూసెక్కులకు చేరుకుంది. దాంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు



తీసుకోవాలని అనిత సూచించారు. ప్రమాద ప్రాంతాల్లో తప్పనిసరిగా హెచ్చరిక బోర్డులతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని తెలిపారు. ప్రజలు హెూర్డింగ్స్, శిథిలా వస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని సూచిం చారు. సోషల్ మీడియాల్లోని వదంతులు నమ్మరాదని..అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.

### అల్పపీడనంతో కోస్తాంధ్రపై ప్రభావం

పశ్చిమ మధ్య, వాయువ్య బంగా ళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కోస్తా జిల్లాల్లో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడనం బలపడి రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో కోస్తా జిల్లాల్లో పలుచోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకా శం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. కృష్ణా నది వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 2,77,688 క్యూసెక్కులుగా ఉంది..వరద ప్రవాహం మొదటి హెచ్చరిక వరకు చేరే అవకాశం ఉంది..నదీ పరీవాహక, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ఆర్‌ఆర్ హ్యాండ్లూమ్స్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరి పట్టణం జీఆర్ స్కూల్ రోడ్‌లో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య మనవడు ఆర్ రోహిత్‌బాబు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటుచేసిన ఆర్‌ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్‌చేసి షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను పరిశీ లించారు. తల్లి భువనేశ్వరి, శ్రీమతి బ్రాహ్మణి కోసం చేనేత చీరలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్విభజనపై మంత్రుల భేటీ



- కొత్త జిల్లాలు, పేర్ల మార్పుపై పరిశీలిస్తాం
- 29, 30 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో పర్యటనలు
- ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు
- సెప్టెంబరు 15 నాటికి సీఎంకు తుది నివేదిక
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సీఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం(జీవోఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జీవోఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటీ అయింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితో పాటు మంత్రులు పి.నారాయ ణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామా నాయు డు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌తో పాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31 లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జీవోఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సక్ర మంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతు న్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జీవోఎంను ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమ యంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాట న్నింటినీ క్రోడికరించి సెప్టెంబర్ 15 నాటికే నివేదికను సీఎంకు అందజేస్తామని చెప్పారు.

ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వవచ్చునని, వినతులకు సెప్టెంబరు 2 అఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహ ద్దుల మార్పులతో పాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జీవోఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జీవోఎంకు సంబంధం లేదని, వాటి జోలికిపోవడం లేదని తెలిపా రు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృం దం పర్యటించి వారి నుంచి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు.

### ప్రజల నుంచి వినతులు

జీవోఓం సమావేశం జరుగుతూ ఉండగానే దాదాపు 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై మంత్రుల బృందానికి తమ వినతులను సమర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతిపత్రం సమర్పిం చారు. అలాగే చీరాల నుంచి వచ్చిన కొందరు బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన బిఎస్ నాయుడుతో పాటు ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. కృష్ణా జిల్లా మడిచర్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని బాపులపాడు మండలం నుంచి తీసేసి నూజివీడు మండలం లేదా ముసునూరు మండలంలో కలపాలని కోరారు.

## జగన్ అంటేనే అరాచకాలు, అకృత్యాలు

- ప్రజాస్వామ్యంపై జగన్ మాట్లాడటం విడ్డూరం
- జగన్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- శాప్ ఛైర్మన్ రవినాయుడు ధ్వజం



విజయనగరం (చైతన్య రథం): అరాచకాలు, అకృత్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించిట్టుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఎద్దేవా చేశారు. విజయనగరంలోని విజ్జీ స్టేడియం, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, కోడి రామ్మూర్తినాయుడు జిమ్‌లను స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాసదుపాయాలు, వసతులను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోని తీసుకురావాలని డీఎస్‌ఏ అధికారులను ఆదేశించడంతోపాటు, క్రీడాకారులకు హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పాలనలో క్రీడలకు గ్రహణం పట్టిందని, క్రీడా నిర్మాణాలన్నీ అర్ధాంతరంగా నిలిచిపోవడంతో బూతు బంగాళాల్లా తయారవడం బాధాకరమన్నారు. 72 ఎకరాల్లో విస్తరించిన విజ్జీ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్వీర్యమైందన్నారు. ఆనాడే అశోక్ గజపతిరాజు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూర్చారని, ప్రభుత్వం కొనసాగితే ఇక్కడ నుంచే అంతర్జాతీయ క్రీడాకారులు తయారయ్యేవారని వెల్లడించారు. కరణం మల్లీశ్వరి, జ్యోతి యర్రాజీవంటి క్రీడాకారులు ఈ ప్రాంతనుంచి రాణిస్తూ దేశఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నార న్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అతి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తామని వివరించారు. విజయనగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

### ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు..

కడప జిల్లాలోని ఉప ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై శాప్ ఛైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు. విజయనగరం జిల్లాలో వైసీపీ హయాంలో జరిగిన మున్సిపల్, జెడ్పీ ఎన్నికలు మీరు చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తులేదా? అంటూ ధ్వజమెత్తారు. ఎన్నికలు జరగనివ్వకుండా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన మీరు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నడూ ఎన్నికలు జరగనటువంటి పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడంపట్ల సర్వత్రా హర్షిస్తున్నారని, దీన్ని తట్టుకోలేక జగన్ సుద్దపూసలా వ్యాఖ్యలు చేయడం దిగుజారుడుతనానికి నిదర్శనమన్నారు. అశోక్ గజపతిరాజును, వారి కుటుంబాన్ని ఎంత హింసించారో, రాష్ట్రంలో మీరు చేసిన అరాచకాలు, అకృత్యాలను ప్రజలు మరిపోలేదన్నారు. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలోకి రావడంతోపాటు.. జగన్ అరాచకాలకు చరమగీతం పాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, పీబీవీఎస్‌ఎన్ బుచ్చిరాజు, ఎండీ రమేష్‌కుమార్, డీఎస్డీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్‌కు భయం పట్టుకుంది

## - మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): ప్రజలకు పులివెందుల భయంపోయింది. జగన్‌కు జనం భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎలాంటి ఢోకా లేదన్నారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. “గతంలో వైకాపా ఎంపీ అవినాష్ రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్ రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా



నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా? మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారు” అని మంత్రి పయ్యావుల వైకాపాను ఎద్దేవా చేశారు.

# శ్రీశైలానికి భారీగా వరద.. ఏడు గేట్లు ఎత్తి నీరు విడుదల

శ్రీశైలం (చైతన్య రథం): శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఏడు గేట్ల ద్వారా అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1,89,651 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2,89,784 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,336 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఏడు స్పిల్ వే గేట్ల ద్వారా 1,89,133 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.7 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీ కాగా ప్రస్తుతం 202.05 టీఎంసీ కొనసాగుతోంది.



### ప్రకాశం బ్యారేజీకి వరద

తెలుగు రాష్ట్రాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతోంది. ఈ క్రమంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువనుంచి వస్తోన్న వరద దృష్ట్యా అధికారులు బ్యారేజీ 39 గేట్లు పూర్తిగా, 31 గేట్లు 8 అడుగుల మేర ఎత్తి 3,63,438 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలారు. వరద ప్రవాహం అధికంగా ఉన్న నేపథ్యంలో కృష్ణా పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# జిల్లాల విభజన ప్రక్రియ అస్తవ్యస్తం

- నెల్లూరులో కలిపిన గ్రామాలను ప్రకాశంలో చేర్చాలి
- జీవోఎంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- మార్కాపురం జిల్లా ఏర్పాటుపైనా వినతిపత్రం



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభ జన ప్రక్రియ అస్తవ్యస్తంగా చేపట్టిందని, నెల్లూరు జిల్లాలో ఉన్న కొండపి నియోజక వర్గంలోని పలు గ్రామాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి కోరారు. జిల్లాల పేర్లు, సరిహద్దులు మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమావేశంలో ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం రామనాథపురం (ఎన్.వి.వి కండ్రిక) ఒక వీధి ప్రకాశం జిల్లా, మరొక వీధి పాలుకూరు పంచాయతీ నెల్లూరు జిల్లా పరిధిలో ఉందిని, దీనిని ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నందన వనంలో కలపాలని కోరారు. జరుగుమల్లి మండలంలోని యద్లూరి పాడు మండల కేంద్రానికి చాలా దూరంలో ఉందని, దీనిని పొన్న లూరు మండలంలో కలపాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆవశ్యతను మంత్రి స్వామి వివరించారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్ర గొండపాలెం పరిసర గ్రామాలు చాలా దూరంలో ఉన్నాయని, ఏదైనా పనుల మీద జిల్లా కేంద్రానికి ఈ ప్రాంత ప్రజలు రావా లంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రకాశం ప్రజలకు మేలు జరుగుందని తెలిపారు.

# చేనేతకు పూర్వవైభవం



- మంత్రి లోకేష్ కృషికి సంపూర్ణ మద్దతిద్దాం
- మంగళగిరి నియోజకవర్గంలో నారా బ్రాహ్మణి పిలుపు
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన
- షోరూమ్‌ను ప్రారంభించిన బ్రాహ్మణి
- కాజలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలన
- మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి కాలనీ పార్క్ సందర్శన
- ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన బ్రాహ్మణి

మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరి నియోజకవర్గంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా మంగళగిరి పట్టణం గోలివారివీధిలో దామర్ల వేణు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన లక్ష్మీశారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్‌ను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీతో కలిసి నారా బ్రాహ్మణి ప్రారంభించారు. ముందుగా గోలివారివీధికి చేరుకున్న నారా బ్రాహ్మణికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య లక్ష్మీ శారీస్ చేనేత వస్త్ర దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో బ్రాహ్మణి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను పరిశీలించారు. డిజైన్‌లకు సంబంధించిన వివరాలను, చేనేతలకు అందుతున్న మద్దతు గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. చేనేతకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు లోకేష్ గట్టి పట్టుదలతో ఉన్నారని, మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గోల్డ్ హబ్, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, పార్క్‌లువంటి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా బ్రాహ్మణి పేర్కొన్నారు. అందరం కలిసి చేనేత రంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం చేనేత చీరను కొనుగోలు చేశారు.

### కాజలో కుట్టు శిక్షణను సందర్శించిన బ్రాహ్మణి

కాజ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి సందర్శించారు. ముందుగా కుట్టు మిషన్ కేంద్రం వద్దకు చేరుకున్న బ్రాహ్మణికి నిర్వాహకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో బ్రాహ్మణి సమావేశమయ్యారు. శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్‌పై వారు కుట్టిన వస్త్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మన మంగళగిరి-మన లోకేష్, జై స్త్రీశక్తి అంటూ ఈ సందర్భంగా మహిళలు నినదించారు.

### శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్క్ సందర్శన

మంగళగిరి పట్టణం ఎస్‌ఎల్‌ఎన్ కాలనీలో 0.35 ఎకరాల్లో రూ.1.06 కోట్లతో మంత్రి లోకేష్ అభివృద్ధి చేసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్క్‌ను బ్రాహ్మణి సందర్శించారు. పార్క్ మొత్తం కలియతిరిగి.. స్థానిక మహిళలు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్క్‌ను బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు. అనంతరం సరదాగా పార్క్‌లో ఏర్పాటుచేసిన ఊయల ఊగారు.

### ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలన

మంగళగిరి పట్టణం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దిగువ సన్నిధి వద్ద దివిస్ లేబరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బ్రాహ్మణి పరిశీలించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఎగువ సన్నిధికి భక్తులు వెళ్లేందుకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బస్సును పరిశీలించారు. బస్సులోకి ఎక్కి భక్తులతో సంభాషించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయిలో నిలుపుతాం

- 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యం
- ఆక్వాకల్చర్ యూనిట్ల నమోదు తప్పనిసరి
- సుంకాలపై కేంద్రంతో సీఎం సంప్రదింపులు
- చికెన్ వ్యర్థాలు చేపల చెరువులకు తరలిస్తే చర్యలు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఆక్వాకల్చర్ కమిటీ తొలి సమావేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని అంత ర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయిలో నిలుపుతా మని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభి వృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చిం చారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అం శాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపే తం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సా హం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని స్పష్టం చేశారు.

**అక్వాకల్చర్ లైసెన్స్ ప్రక్రియ సరళీకరణ**

రైతులు ఇకపై ఏపీఎస్ఏడీఏ చట్టం కింద తమ ఆక్వా చెరు వులను ఆన్‌లైన్‌లో సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని చెప్పారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడాని కి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యత ను, ట్రేసబిలిటీని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుంద ని తెలిపారు. డి-పట్టా, అసైన్, సీజేఎఫ్ఎస్ భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు ఏపీఎస్ఏడీఏ చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగు తుందని తెలిపారు.

**పౌల్ట్రీ వ్యర్థాల వాడకంపై నిషేధం**

కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతు న్నట్లు గుర్తించామని చెప్పారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరే కిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపి వేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాల ను చేపల ఆహారంగా వేసినట్లు రుజువైతే వెంటనే వారి లైసెన్స్‌లు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**సముద్ర, జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం**

రాష్ట్రంలో మారికల్చర్, రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాం తాలు, జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి మత్స్యకారు లు, మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే దీని లక్ష్యం. ఇందుకోసం అనువైన 4-5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటారు.

**అమెరికా టారిఫ్‌ల ప్రభావం తగ్గించడానికి చర్యలు**

భారతీయ రొయ్య ఎగుమతులపై ఆగస్టు 27 నుంచి అమెరికా విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎంపెడా సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అవకాశాలను వినియోగించుకోవాలని తెలి పారు. ఎగుమతిదారులు, ప్రాసెసర్లు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. ఆక్వా రైతులకు మేలు జరిగేలా అధిక సుంకా ల వ్యవహారంపై సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో సంప్ర దింపులు చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీని కంపెనీ చట్టం కింద ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఎఫ్ఎఫ్‌పీవోలు, అక్వాకల్చర్ రంగంలోని ఇతర వ్యాపారులు సభ్యులుగా ఉంటారు. దేశీయ వినియోగాన్ని పెంచడానికి ఇది ఎన్ఈసీసీ మోడల్ తరహాలో పనిచేస్తుంది. ఈ సమావేశంలో ఏపీఎస్ఏడీఏ కో-వైస్ చైర్మన్ ఆనం వెంకట రమ ణారెడ్డి, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయిక్, ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులకు జగన్ బెదిరింపు నేరపూరితం

- ప్రజాస్వామ్య విరుద్ధంగా వారి ప్రవర్తన
- జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో విరుద్ధంగా ప్రవర్తించారు
- వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడ్డారు
- వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై బెదిరిం పులు, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల కమిషన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఏపీఈ డబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్ తదితరులు ఎన్నికల కమిషన్ అధికారులను కలిసిన వారిలో ఉన్నారు. అనం తరం మీడియాతో వర్ల రామయ్య మాట్లాడుతూ ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్న పోలీ సులపై వైసీపీ నేతలు అభాండాలు వేస్తున్నారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి కూడా ప్రత్య ర్థులకు అవకాశం ఇవ్వని సంఘటనలు జగన్ ఒకసారి గుర్తు చేసుకోవాలి. నామినేషన్లు చించివేసిన సంఘటనను జగన్‌రెడ్డి మర్చి పోవడం మంచిది కాదు. నామినేషన్ వేస్తారేమోనని అభ్యర్థుల ఇళ్లలో సారా సీసాలు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన విషయం మరిచిపోతే ఎలా? గత మూడు దశాబ్దాలుగా ఓటుహక్కు వినియో గించుకోని పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు ఈ రోజు స్వేచ్ఛగా, ధైర్యంగా ఓటేయడం చంద్రబాబు ప్రజాస్వామ్య పాలనకు నిదర్శ నం. గతంలోలా రిగ్గింగ్‌లు, బూత్ స్వాధీనం చేసుకోవడాలు, దొంగ ఓట్లు వేయడాలు లేవు. ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ జరిగితే దాన్ని తప్పుబట్టడం జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వానికి అద్దం పడుతుంది. పోలీసు అధికారులను వ్యక్తిగతంగా దూషించడం తగదు. ఆ పోలీస్ అధికారిని కోస్తే కడపకు సరిపోతాడని కించప రచడం చట్టరీత్యా నేరం. పోలీసులు చట్టబద్ధంగా అరెస్టు చేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి, పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోవడం కూడా నేరమే. అతని ముఠాపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు తెలిపారు.



**జగన్ పాలన.. రాక్షస పాలనకు నిర్వచనం**

పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ14 ఏళ్లకు పైగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబుపై జగరెరెడ్డి దుర్భాషలాడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. 31 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న మీరే అసలైన డెకాయిట్స్. వృద్ధులకు రూ.3 వేల హామీ ఇచ్చి అమలు చేయలేదు. చంద్రబాబు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నా రు. అమ్మఒడి పేరుతో మోసం చేసిన మీరు, 67 లక్షల విద్యార్థులకు సాయం చేసిన 'తల్లికి వందనం' పథకాన్ని విమర్శించడం హాస్యాస్పదం. మూడు రాజధానుల పేరిట రాజధా నిని నాశనం చేసి, అమరావతిని అభివృద్ధి చేస్తున్న నాయకుడిని తప్పుబట్టడం విచిత్రం. పోలవరం 72 శాతం పూర్తి అయినా వెనక్కి నెట్టారు. 2027లో పూర్తి చేయాలని చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి 500కి పైగా గ్రామాలకు నీళ్లు అందించే పనిని రాక్షస పాలన అంటారా? బీసీలపై దాడులు చేసిన మీ పాలనకు విరుద్ధంగా, వారికి పదవులు, సంక్షేమం కల్పిస్తున్న చంద్రబాబుపై విమర్శలు మీకు తగవని హితవుపలి కారు. ఎన్నికల ముందు తప్పుడు, మార్ఫింగ్ ఫొటోలు చూపడం అసత్య ప్రచారం చేశారు. మార్ఫింగ్ వెనకున్న నిజానిజాలను త్వరలో బయట పెడతామని హెచ్చరించారు.

**అసెంబ్లీకి వెళ్లాలంటే జగన్‌కు భయం**

దేవినేని ఉమా మాట్లాడుతూ ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ జెడ్పీటీసీ ఎన్నికల ప్రాంతంలో ప్రచారం నిర్వహించి వచ్చారు. అక్కడి ప్రజలు మూడు దశాబ్దాల తర్వాత ఓటు వేయడానికి అవకాశం దొరికిందని ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. గత 30 ఏళ్లు తండ్రికొడుకుల పరిపాలనలో పులివెందుల, కడప జిల్లాల్లో ప్రజాస్వామ్యం నశించిందని మేము ఎన్నో సార్లు చెప్పాం. అయినా జగన్‌రెడ్డి ఇవాళ ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు. 2020 ఎంపీటీసీ ఎన్నికల్లో 9,696 స్థానాల్లో 2,362 ఏకగ్రీవం చేయగా, జెడ్పీటీసీ 652 స్థానాల్లో 126 స్థానాలకు నామినేషన్లు పడకుండా చేశారు. ఈసారి 11 నామినేషన్లు వచ్చి, రెండు స్థానాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. రక్తపాతం లేకుండా ఎన్నికలు జరిగాక, రీ పోలింగ్ కోసం అభ్యర్థులను తాడేపల్లి ప్యాలెస్‌కి తీసుకెళ్లడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఇప్పుడు డీఐజి కోయ ప్రవీణ్ అద్భుతంగా ఎన్నికలు నిర్వహించగా, ఆయనపై జగన్ విమర్శలు తగదు. పోలీసులపై చేసిన బాడీ షేమింగ్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ వెంటనే కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి. పులివెందుల ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు తప్పించుకుని పార్టీ కార్యాలయంలో కూర్చోవడం చట్టవిరుద్ధమన్నారు. పులివెందుల, కడప ప్రజలు టీడీపీ అభ్యర్థులను రెండు జెడ్పీటీసీ స్థానాల్లో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**జగన్ మానసిక స్థితి బాగోలేదు**

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ప్రవర్తన పూర్తిగా ఉన్మాద స్థాయికి చేరింది. ప్రజాప్రతినిధులపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేయడం, ఎవరినీ పట్టించుకోకపోవడం స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు అధికారం లో లేని సమయంలో కూడా అదే అహంకారంతో అధికారులను దూషించడం, ముఖ్య మంత్రిని అవమానించడం ఆయన మానసిక స్థితి ఎంత దిగజారిందో చూపిస్తుంది. మళ్లీ అధికారంలోకి వస్తే తన ఇష్టం వచ్చినట్లు హింసాత్మక చర్యలకు కూడా వెనుకాడరని, ఆయన మాటలే సూచిస్తున్నాయి. ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం వైసీపీ పార్టీకి ఉన్న గుర్తింపును శాశ్వతంగా రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. జగన్ చేసిన ఈ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని, వైసీపీని మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా బహిష్కరించాలని అన్నారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్ తదితరులు కూడా ఉన్నారు.

# రైతు బాగుంటేనే అందరం బాగుంటాం

**●20 సెంట్లు ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందుతుంది**

**●అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**




పార్వతీపురం (చైతన్యరథం): రైతు బాగుంటేనే అందరం బాగుంటామని, అటువంటి రైతులను ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అయిన సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం నుంచి పార్వతీపురం మార్కెట్ యార్డ్ వరకు ఆనందోత్సవ ర్యాలీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నర్సిపురం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సెంట్లు ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు 20,000 అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు సైతం ఈ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేస్తుందని, త్వరలోనే కౌలు రైతులకు కేవైసీ పూర్తి చేసి ప్రతి ఒక్కరికి 20వేల రూపాయలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందని అన్నారు. అన్నం పెట్టిన రైతు బాగుండాలని మనమంతా కోరుకుందాం అన్నారు. రైతు కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతు కష్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. ఈరోజు జరిగిన ఈ ఆనందోత్సవ ర్యాలీలో 130 ట్రాక్టర్లతో రైతుల పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్వతీపురం సీతానగరం, బలిజిపేట కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే తొయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, దలైవలస గ్రామానికి చెందిన వాకాడ ప్రణవ్ కుమార్ అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.56,9257 ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో మరడానా తవిటినాయుడు, ముదిలి విజయ అంకుశం, మరడానా నారాయణస్వామి, లక్నాపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలి

పాతపట్నం (చైతన్యరథం): కేంద్రంగా కొత్తజిల్లాను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మండల ముఖ్య నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాతపట్నం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతానికి పునర్ వైభవం వస్తుందన్నారు. పాతపట్నం పార్లమెంటరీ కేంద్రంగానే వీవీగిరి లాంటి గొప్ప నాయకులు పార్లమెంట్‌లో అడుగుపెట్టారని గుర్తు చేశారు. కాలక్రమంలో గతంలో పాలకుల వైఫల్యంతో రెవెన్యూ డివిజినల్ కేంద్రం పలాసకు, 100పడకల ఆసుపత్రి పాలకొండకు తరలిపోయిందన్నారు. గతంలో టీడీపీ పాలనలో ఏడు మండలాలతో పాతపట్నం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో ప్రతిపాదనలు పూర్తయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల కారణంగా అది కార్యరూపం దాల్చలేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇది బుట్ట దాఖలైందన్నారు. ఒడిశా సరిహద్దులో ఉన్న పాతపట్నంలో జిల్లా కేంద్రం ఏర్పాటుతో ఇరురాష్ట్రాల సరిహద్దు భూసమస్యలు, జల వివాదాలకు సత్వర పరిష్కారం దొరుకుతుందన్నారు. ప్రధానంగా నేరనియంత్రణలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పలాస జిల్లాలో కలపడంతో పాతపట్నంకు ఒరిగేదేమీ ఉండదని అభిప్రాయపడ్డారు.

# యువత గంజాయి బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**● గంజాయి కార్యకలాపాలపై ఉక్కుపాదం - పొరుగు రాష్ట్రాల నుంచి రైళ్ల ద్వారా వచ్చే గంజాయిని సమర్థవంతంగా అడ్డుకుంటున్నామన్న ఐజీ**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామని యువత ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈగిల్ ఐజీ రవి కృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి రైళ్ల ద్వారా వచ్చే గంజాయిని సమర్థవంతంగా అడ్డుకుంటున్నామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి కేసుల్లో పట్టుబడితే 10 నుంచి 20 ఏళ్ల జైలుశిక్ష పడుతుందని కనీసం బెయిల్ కూడా దొరకదని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ సేవించినా, అమ్మినా, పాస్ పోర్టు, ప్రైవేటు ఉద్యోగం ఇవ్వరని వివరించారు. యువకులు ఈ మత్తు మహమ్మారి జోలికి పోవద్దని చెప్పారు. డ్రగ్స్ నిషేధంపై ఈగిల్ టీమ్, యునైటెడ్ ఈవెంట్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సదస్సులో ఈగిల్ టీం ఐజీ రవికృష్ణ, ఎస్పీ నగేష్, విజయవాడ డిప్యూటీ పోలీసు కమిషనర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షల మంది విద్యార్థులను డ్రగ్స్ నుంచి రక్షించామని, 60 వేల విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. అల్లూరి జిల్లాలో 370 గ్రామాల్లో ఆపరేషన్ చైతన్యం నిర్వహించామని, ఒడిశాలోని 5 జిల్లాల నుంచి రైళ్ల ద్వారా వస్తున్న గంజాయిని అడ్డుకుంటున్నామని చెప్పారు. ఓపీయాడ్స్ మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణాల్లో అమ్మరాదని ఆదేశించినట్లు చెప్పారు. విద్యాసంస్థలకు 100 గజాల దూరములో పొగాకు ఉత్పత్తులను అమ్మకుండా నిషేధించామని, డ్రగ్స్, గంజాయి భూతం ఎక్కడా ప్రవేశించకుండా ప్రజల సహకారం కూడా అవసరమని రవికృష్ణ అభిప్రాయపడ్డారు. అల్లూరి జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించినట్లు ఈగల్ ఐజీ రవికృష్ణ వెల్లడించారు. ఇప్పుడు గంజాయి అంతా ఒడిశా నుంచే వస్తోందన్నారు. ఆ రాష్ట్రం నుంచి వచ్చే అన్ని రైళ్లను తనిఖీ చేస్తున్నామని, స్మగ్లర్లను గట్టిగా హెచ్చరిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా వారి ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో డ్రగ్స్ అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రద్దీ కూడళ్లు, కొన్ని ఆవాస, నగర శివారు ప్రాంతాలు ఇవే పోలీసులు, ఈగల్ బృందాల ప్రధాన తనిఖీ ప్రాంతాలు. ఒడిశా, మన్యం జిల్లాల నుంచి రైళ్లలో గంజాయి తరలిస్తున్న ముఠాలపై దృష్టి సారించి రైల్వేస్టేషన్లలో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. పాత నేరస్థుల కదలికలపైనా నిఘా పెడుతున్నారు. గంజాయి ఎక్కణ్నుంచి తెస్తున్నారు. ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరెవరికి అమ్ముతున్నారన్న సమాచారంతో దాడులు చేసి ముఠాలను అదుపులోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెక్‌పోస్టులు వద్ద నిఘా పటిష్ఠం చేసి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నడుకుదిటి



రణస్థలం (చైతన్యరథం): నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. 25 కుటుంబాలకు రూ.22 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్రబాబునాయుడు నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, లావేరు, జి.సిగడాం, రణస్థలం మండలాల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి సురేష్, కె.రవికుమార్, లంక శ్యామలరావు, కూటమి నాయకులు పిసిని జగన్నాతథంనాయుడు, కూనపల్లి దామోదరరావు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం... తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా రాబోయే మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఏపీలో బుధవారం నంద్యాల, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు కువరనున్నాయి. గురువారం ప్రకాశం, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. అనంతపురం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు బుధవారం నుంచి శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**తెలంగాణలో నేటి వాతావరణం ఇలా..**



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్రంలో అత్యంత భారీ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ మూడు రోజులు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హైడ్రా హెచ్చరికలు జారీ చేసింది. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వరద నీరు రోడ్లపై నిలిచిపోకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎక్కడికక్కడ హైడ్రా చర్యలు చేపట్టింది.

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు : ఎమ్మెల్యే బండారు

## ●ఆలమూరులో జరిగిన రైతు సంబరాల్లో ... 200 పైగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ



కొత్తపేట (చైతన్యరథం): రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో బుధవారం జరిగిన రైతు సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు తరలి రావడంతో పాటు 200 పైగా ట్రాక్టర్లతో చొప్పెల్ల, నవాబు పేట, కొత్తూరు సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా చిత్రపటాలకు ధాన్యాభిషేకం నిర్వహించారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2320 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసిందని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో 23,000 మంది రైతులకు సుమారుగా రూ. 17కోట్లు జమ చేసిందని వ్యాఖ్యానించారు. జనాభాలో రెండు వంతుల మంది వ్యవసాయం మీదే ఆధారపడి బ్రతుకుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఎదుర్కొన్న ఇక్కట్లు అన్ని ఇన్ని కావన్నారు. రీ సర్వే పేరుతో జగన్ చేసిన తప్పిదాలకు నేడు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జగన్ తన బొమ్మ రైతుల పాసు పుస్తకాల మీద వేసుకున్నాడని, ఇంత దిగజారుడుతనం బ్రిటిష్ పరిపాలనలో సైతం ఎన్నడూ లేదని, రైతుల పాస్ పుస్తకాల మీద బ్రిటీష్ రాణి ఫోటో వేసుకోవడానికి ఆంగ్లేయులు సైతం సాహసించలేదని ఎద్దేవ చేశారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టి వెళ్లిపోయిన రూ.1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. వైసిపి హయాంలో పాడి రైతులకు ఒక్క గోకులం కూడా ఇవ్వలేదని, ఒక్క బరకం కానీ,కనీసం ఎండు గడ్డి కూడా ఇవ్వలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే రైతులకు గోకులం షెడ్లు నిర్మించామన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి రైతుల ఖాతాలో రూ 20వేలు జమ చేస్తానని తెలిపి కేవలం రూ.7500 మాత్రమే జమ చేసి రైతులను మోసం చేశారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు ఖాతాలో రూ. 20వేలు జమ చేయడం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో రూ.4వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులు అమూల్‌కి ధారా దత్తం చేశారని అయితే రైతులకు మేలు చేయకుండా అమూల్ చేతులెత్తేసింది అన్నారు. రైతులకు బీమా సొమ్ములు సైతం చెల్లించని ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. పంట నష్టపరిహారం సొమ్ములు అప్పట్లో వైసీపీ నాయకులు బొక్కేసారన్నారు. రైతులకు అన్ని విధాల మేలు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

## ● మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి పొంగూరు నారాయణను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధుల మంజూరుపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పశ్చిమ నియోజకవర్గ ప్రజలను వేధిస్తున్న ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వీధి కుక్కల నియంత్రణ, ఖాళీ స్థలాల శుభ్రత, భవనాల కూల్చివేత చర్యలు, కాలువల శుభ్రత, మౌళిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయి. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "గుంటూరు పశ్చిమ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. వీధి కుక్కల సమస్య, పారిశుద్ధ్య లోపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని మంత్రిని కోరాను. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ ఈ సమస్యలను సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ఎమ్మెల్యే బండారుకు తృటిలో తప్పిన ప్రమాదం



అమలాపురం (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలాపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో సుమారు 100 ట్రాక్టర్లతో పేరూరు వై జంక్షన్ నుండి భట్నవిల్లి జంక్షన్ వరకు రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భట్నవిల్లి సెంటర్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాతలకు ప్రకటించిన 20 వేలులో మొదటి విడతగా రూ.7000 వారి ఖాతాల్లో జమ చేసిన చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరావతిలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు శంకుస్థాపన



అమరావతి (చైతన్యరథం): అమరావతి రాజధానిలో మరో మైలురాయి. తుళ్లూరులో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కొత్త అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ శంకుస్థాపన బుధవారం జరిగింది. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం.. నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నారా బ్రాహ్మిణి సహ.. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.. 25 ఏళ్ల సేవా వారసత్వం కలిగిన బసవతారకం సంస్థ, ఇప్పుడు రాజధాని అమరావతి విస్తరణతో అడుగులు వేసింది. అధునాతన క్యాన్సర్ కేర్ సెంటర్‌తో పాటు రెండు దశల్లో రీసెర్చ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనుంది. రాజధాని అమరావతిలో తొలిదశ పనులు మళ్లీ ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు, జడ్జీలు, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల నివాస భవనాల నిర్మాణం వేగం. రూ.55 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం కానున్న వాతావరణంలో, తుళ్లూరులో జరిగిన ఈ శంకుస్థాపన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. 21 ఎకరాల విస్తీర్ణం. రెండు దశల్లో అభివృద్ధి. సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధన, రోగి కేంద్రీకృత సంరక్షణ ప్రధాన లక్ష్యం. అత్యాధునిక వైద్య సాంకేతికత, బహుళ వైద్య విభాగాల సమన్వయంతో ప్రపంచ స్థాయిలో నిర్మించనున్నారు. ఆసుపత్రిలో 500 పడకల సామర్థ్యం. రూ.750 కోట్ల పెట్టుబడితో అధునాతన రేడియేషన్, శస్త్రచికిత్స సాంకేతికతలు నివారణ నుంచి పునరావాసం వరకు సమగ్ర చికిత్స 2028 నాటికి ప్రారంభం.. రెండో దశ - విస్తరణ అదనంగా 500 పడకలు - మొత్తం 1,000 పడకల సామర్థ్యం. దేశవ్యాప్తంగా వేలాది క్యాన్సర్ రోగులకు సేవలందించిన బసవతారకం ఆసుపత్రి, అమరావతి ప్రాజెక్ట్‌తో వెనుకబడిన ప్రాంతాలకు ప్రపంచ స్థాయి చికిత్స అందించనుంది. 21 ఎకరాల విస్తీర్ణం. రెండు దశల్లో అభివృద్ధి. సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధన, రోగి కేంద్రీకృత సంరక్షణ ప్రధాన లక్ష్యం.

# అమరావతి రాజధానికి కొండంత అండ దూండీ వినాయకుడు

## ●72 అడుగుల మట్టి విగ్రహం నమూనా చిత్రపటాన్ని ఆవిష్కరించిన ఎంపి కేశినేని శివనాథ్




విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వినాయక పండుగ సందర్భంగా ఖైరతాబాద్ వినాయక విగ్రహం గురించి మాట్లాడుకునే వాళ్లం... ఇప్పుడు ఏపిలో అమరావతి రాజధాని ప్రాంతంలో దూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన 72 అడుగుల మట్టి వినాయక విగ్రహం అంత ప్రాచుర్యం పొందిందని, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం విద్యాధర పురంలోని లేబర్ కాలనీ గ్రౌండ్‌లో దూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన 72 అడుగుల వినాయక విగ్రహ నమూనా చిత్రపటాన్ని, వినాయక చవితి ఉత్సవాల కరపత్రాన్ని బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ఈ ఏడాది శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతిగా దూండీ వినాయకుడు భక్తులకి దర్శనమివ్వనున్నారు. దూండీ గణేష్ సేవ సమితి కమిటీ సభ్యులతో కలిసి మట్టి వినాయక విగ్రహం నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా భారీ ఎత్తులో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంకల్పించిన దూండీ గణేష్ సేవా సమితిని హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఖైరతాబాద్ వినాయక విగ్రహం తయారు చేసే శిల్పిలే ఈ భారీ మట్టి వినాయక విగ్రహాన్ని తయారు చేయటం ఎంతో సంతోషంగా వుందన్నారు. అనంతరం రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు, దూండీ గణేష్ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దూండీ రాకేష్ మాట్లాడుతూ... ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి వచ్చే సెప్టెంబర్ 9వ తేదీ ఆదివారం వరకు దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం జరుగుతుందన్నారు.

# గీత కులాలకు మేలు చేసిన వ్యక్తి చంద్రబాబు

## ●ఏపీ శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



కాకినాడ (చైతన్యరథం): గీత కులాలకు మేలు చేసింది కూటమి సీఎం చంద్రబాబే అని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు అన్నారు. కాకినాడ రూరల్ తూరంగిలో బుధవారం గీతకులాల ఆపద్బాంధవుడు చంద్రబాబు పేరుతో రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ... చంద్రబాబు గీత కులాలకు మద్యం షాపులు, బార్లలో 10 శాతం రిజర్వేషన్లు, లైసెన్సు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించి, ఆపద్బాంధవుడుగా నిలిచారని కొనియాడారు. ఇందుకు కృతజ్ఞతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో 300 ట్రాక్టర్లతో తూరంగి నుంచి వేళంగి వరకూ జరిగిన అన్నదాత సుఖీభవ ర్యాలీలోను, రైతు సంబర సభలోను ఆయన పాల్గొని అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం న్యాయ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలకు సంజీవని.. ముఖ్యమంత్రి సహాయ నిధి : ప్రత్తిపాటి



**జగన్ కఠిన హృదయంతో పేదల జీవితాల్లో చీకట్లు నింపాడు**

చిరు సాయమైనా పెద్ద లబ్ధి కలిగిస్తుందనే మాట సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీతో రుజువైందన్న ప్రత్తిపాటి.. ఎంతటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారైనా తమ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ సాయం

చిలకలూరిపేట (చైతన్యరథం): అనారోగ్య సమస్యలతో పేదల జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోకూడదన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సంజీవని వంటి సీఎంఆర్ఎఫ్ పంపిణీని పునరుద్ధరించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన తననివాసంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించారు. మొత్తం 31 మంది లబ్ధిదారులకు.. వారి కుటుంబసభ్యులకు రూ.28,13,197ల విలువైన చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. పొందవచ్చన్నారు. పేదలు తమ వ్యాధులకు సంబంధించిన వివరాలతో దరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం వేగంగా ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేస్తోందని ప్రత్తిపాటిచెప్పారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ చిరు సాయాన్ని కూడా నిలిపివేసి, లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో తీరని శోకం నింపాడని ప్రత్తిపాటి తెలిపారు. మానవత్వం ఉన్న ఎవరైనా పేదల్ని ఆదుకోవడానికి ముందుకు వస్తారని, అలాంటిది గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కఠినంగా వ్యవహరించి పేదల జీవితాల్లో చీకట్లు నింపాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాత బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వారి కష్టాలను నష్టాలను తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి పాత బిల్లులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాత బిల్లులు చెల్లించుటకు వెంటనే వాటి వివరాలు పంపవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు వివరించారు.

వినుకొండ (చైతన్యరథం): అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారికి పాత బిల్లులు చెల్లించి ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సిబ్బందితో బుధవారం ఉదయం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొని మాట్లాడారు. 2014-2019 మధ్యకాలంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, డంపింగ్ యార్డులు, గోకుల షెడ్లు పలు అభివృద్ధి పనులు చేసినవారికి అరాచక వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా నష్టపోయి అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. పల్నాడు జిల్లాలో మొత్తం 3904 పనులకు 80 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, వినుకొండ నియోజకవర్గంలో జరిగిన 1054 పనులకు సంబంధించి 26 కోట్ల 72 లక్షల బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం బిల్లులు రావలసిన వారు ఆయా మండలాల పంచాయతీరాజ్ ఏఈ, ఎంఎన్ఆర్ఇజిఎస్ ఏపీవోలను సంప్రదించి చేసిన వర్క్ ఐడి నెంబర్ పెండింగ్ బిల్లు లిస్టులో పరిశీలించి లిస్టులో లేనియెడల వెంటనే నమోదు చేయించుకోవాల్సిందిగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. సమావేశానికి పలనాడు జిల్లా ద్వామ పిడి సిద్ధ. లింగమూర్తి, ఏపీడి బూసిరెడ్డి, ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, బ్లెండర్లు పాల్గొన్నారు.

# బీహార్‌కి చెందిన పేద విద్యార్థినిలకు నందమూరి బాలయ్య ఆర్థిక సాయం



అమరావతి (చైతన్యరథం): బీహార్‌కి చెందిన పేద విద్యార్థినిలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం అందజేశారు. తుళ్లూరులో జరిగిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మంది పేదవారికీ సేవాలందిస్తోంది అన్నారు. అందులో భాగంగా తన పిలుపు మేరకు బీహార్‌కి చెందిన విద్యార్థినిలకు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ రెండు ల్యాప్ టాప్‌లు అందించడం అభినందనీయమన్నారు. తాను చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

# సచివాలయాల్లో నెట్ కనెక్షన్లు ఇప్పించండి

**●మంత్రి నారాయణకు విన్నవించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు జిల్లాలో ప్రజలు, ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధి వంటి అంశాలపై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో కలిశారు. గుంటూరు నగరంలో సమగ్ర అభివృద్ధి దిశగా పనులు చేపట్టామని, దీనికి మరింత సహకారం అందించాలని మంత్రిని కోరారు. జిల్లాలోని సచివాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేక ప్రజలు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు సర్వీసులు అందించేందుకు అడ్డంకిగా ఉందని వివరించారు. దీంతోపాటు కొన్ని సచివాలయాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు సైతం దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మతులు చేయించాలని కోరారు. మున్సిపాలిటీలో టీపీఎస్, ఏఈ, శానిటరీ ఇన్స్ పెక్టర్ వంటి సూపర్ వైజరీ పోస్టుల ఖాళీగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు అందిస్తోన్న సేవలతోపాటు ఈ పోస్టుల భర్తీ ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని వివరించారు. గుంటూరు నగరంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విన్నవించారు. గుంటూరు నగరంలోని ఆటోనగర్‌లో ఎక్కువ మంది నిరుపేద కార్మికులు ఉంటారని, ఇక్కడ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# గన్నవరంను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి : యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): విజయవాడకు సమీపంలో ఉన్న గన్నవరంను కృష్ణాజిల్లా నుంచి వేరుచేసి ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశానికి హాజరైన ఇన్‌ఛార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లాల పునర్విభజన పేర్లు, సరిహద్దుల మార్పు కోసం ఏర్పాటు చేసిన శాసనసభ ఉప కమిటీలో సభ్యులుగా ఉన్నందున ఈమేరకు సత్యకుమార్‌కు యార్లగడ్డ వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... జిల్లాల పునర్విభజన జరిగిన సమయంలో భోగోళికంగా విజయవాడను ఆనుకొని ఉన్న గన్నవరం మండలాన్ని మచిలీపట్నం కేంద్రంగా ఉన్న కృష్ణాజిల్లాలో కలపటం వల్ల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలకి ఇబ్బందికరంగా మారిందన్నారు. జిల్లాల పునర్విభజనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రభుత్వం పూనుకున్నందున, విజయవాడ పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న గన్నవరం మండలాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని, ఉంగుటూరు, బాపులపాడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. అదేవిధంగా విజయవాడలో ఉన్న విజయవాడ రూరల్ మండలాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణాజిల్లాలో ఉందని కానీ విజయవాడకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ జిల్లా గాను ఎన్టీఆర్ జిల్లాను కృష్ణాజిల్లా గాను ఈ రెండు జిల్లాల పేర్లు మార్పు చేయాలని యార్లగడ్డ ప్రభుత్వాన్ని కోరారు.

# స్వర్ణాంధ్ర నిర్మాణానికి ప్రగతి సూచికలే పునాదులు

**●ఘన వారసత్వ సంపదను భావితరాలకు అందించేందుకే విజయవాడ ఉత్సవ్**

**●అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్**




విజయవాడ (చైతన్యరథం): సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి కీలక ప్రగతి సూచికలే (కేపీఐ) పునాదులని.. నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లోనూ వృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బుధవారం విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో ఎన్‌టీఆర్ జిల్లా మూడో సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ జి.లక్ష్మీశతో పాటు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకటరావు, వసంత వెంకట కృష్ణప్రసాద్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు సానుకూల దృక్పథంతో పనిచేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకునేందుకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. డీఆర్‌సీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

**డ్వాక్రా బజార్ల ఏర్పాటు కీలకం: ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి వివిధ అంశాలను ప్రస్తావించారు. విజయవాడ అర్బన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు డ్వాక్రా బజార్ల ఏర్పాటు, ఎర్రకట్టపై వంతెన ఆధునికీకరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ వర్క్ డీపీఆర్, అర్బన్ నియోజకవర్గాల పరిధిలో ఫుడ్ కోర్టుల ఏర్పాటు, మూడు కాలువల గట్ల సుందరీకరణతో పాటు గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనలు, గ్రేటర్ విజయవాడ ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా వచ్చే దసరా నవరాత్రుల సమయంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న దసరా ఉత్సవ్ విజయవంతానికి సమష్టి కృషి అవసరమని.. విజయవాడ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తం చేసే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కృష్ణనదికి భారీ వరద నీరు... జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీ**

కృష్ణానదికి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి నేపథ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశాను బుధవారం కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ కృష్ణనదికి నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణానదీ పరివాహాక ప్రాంతాల్లో, లోతట్లు ప్రాంతాల్లో నివసించే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, మందులు వంటి తగిన సదుపాయాలు కల్పించాలన్నారు.

# ఆక్రమిత వక్ఫ్ భూములను వెనక్కి తెచ్చాం

**26 జిల్లాల ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లతో బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష**

**ప్రతిభ కనపరిచిన అధికారులను గౌరవించి, సత్కరిస్తామని వెల్లడి**



నెల్లూరు, (చైతన్యరథం): ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆంధ్ర రాష్ట్రంలోని 26 జిల్లాల ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్, జోనల్ అధికారులుగా నియమించిన సూపరింటెండెంట్‌లతో వీడియో కాన్ఫరెన్స్ లో రివ్యూ నిర్వహించారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, ముస్లిం సమాజ సంక్షేమం, ఆదాయ వృద్ధి, ఉత్పత్తి లు అజెండా గా రివ్యూ సమావేశం సాగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, బోర్డు ఏర్పడిన కొంతకాలంలోనే ఆక్రమణకు గురైన అనేక ఎకరాల భూమిని వెనక్కి తీసుకొచ్చామని, అక్రమణకు గురైన భూమిలో కనీసం 50 శాతం వెనక్కి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన పనితీరును కనపరుస్తున్న పలువురు ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లను అభినందించారు. జిల్లాల వారీగా, వక్ఫ్ సంస్థల వారీగా వక్ఫ్ బోర్డుకు రావాల్సిన బకాయిల గురించి చర్చించి, బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని అధికారులను సూచించారు. త్వరలో వక్ఫ్ బోర్డ్ తరఫున మొదలు పెట్టబోతున్న స్కిల్ డెవలప్మెంట్, విద్యా పథకంపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతిభ కనబరిచిన అధికారులను గౌరవించి సత్కరిస్తామని తెలిపారు.

# సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర కలను సాకారం చేయాలి

**నెల్లూరీయులకు నుడా చైర్మన్ శ్రీనివాసరెడ్డి పిలుపు**



నెల్లూరు, (చైతన్యరథం): చదివిన బడిని పుట్టిన నేలను పీఫోర్ ద్వారా అభివృద్ధి చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బంగారు కుటుంబం, మార్గదర్శి ద్వారా పేద ప్రజల జీవితాలలో మార్పు తీసుకురావాలనే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించింది అన్నారు. 2047 కల్లా ఏపీలో పేదరికం నిర్మూలించి అందరికీ అభివృద్ధి చెందే అవకాశం కల్పించడం కోసం సీఎం చంద్రబాబు పీ4 ను అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు. తన సతీమణి కోటంరెడ్డి సంధ్య మల్లెల సంజీవయ్య హైస్కూల్‌ను దత్తత తీసుకున్నారని అన్నారు. దేశ విదేశాల్లో స్థిరపడ్డ నెల్లూరీయులు పీ4లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్కూల్ దత్తత తీసుకునేందుకు తన స్నేహితులు చాలా మంది సిద్ధంగా ఉన్నారని వారిని కూడా పీ4లో భాగస్వామ్యులను చేస్తానని కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఏసీ నగర్లోని మల్లెల సంజీవయ్య ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 11 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో 50 లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు కలలు కంటున్న స్వర్ణాంధ్ర కోసం అందరూ నడుంబిగించాలన్నారు. ఐ లవ్ నెల్లూరు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గంజాయి బారిన పడ్డ యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి, సరైన మార్గంలో నడిపించేందుకు నుడా ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో నుడా సెక్రటరీ పెంచల్ రెడ్డి ఉన్నారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా ఈపూరు స్ట్రెయిట్ కట్ నిర్మాణం

**సమీక్షా సమావేశంలో బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి, పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎస్పీ, రైతులు, మత్స్యకారులు**

బాపట్ల, (చైతన్యరథం): ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ, రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటు రైతు, మత్స్యశాఖ సంఘ సభ్యులతో కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం మాలకొండయ్య, ఎస్పీ తుషార్ డ్యూటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీ శాఖ వారు కాలువ వారిదని, దానిని వంపు తిప్పడానికి వీలు లేదని తెలిపారని అన్నారు. ఈపుడుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పై అడవి పాలెంలోని 7 గ్రామాలు, వాడరేవులోని 6 గ్రామాలు,593 బోట్లతో 1126 మంది సొసైటీ సభ్యులు, 13 గ్రామాలు, 1303 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. రైతులను,మత్స్యకాలను దృష్టిలో పెట్టుకొని జెట్టి నిర్మాణానికి అనుమతి ఇస్తానన్ని కలెక్టర్ తెలిపారు. రాటిఫికేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. మత్స్యకారులను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కోసం రైతులకు, మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా కొంతమేరకు ఈపుపాలెం స్ట్రైట్ కట్ కాలువను మలుపు తిప్పాలని ఆయన అన్నారు. కాలువను మలుపు తిప్పుటలో భూమి నష్టపోయిన రైతుకు మత్స్య శాఖ వారు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ల్యాండ్ కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. రిటైనింగ్ కూడా శాస్త్రీయంగా తుఫాను గాని సునామీలను తట్టుకునే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి 25 కోట్ల రూపాయలు వస్తుందని మత్స్య శాఖ కమిషనర్ తెలిపినట్లు ఆయన చెప్పారు. డీపీఆర్ తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. ఆ ప్రతిపాదనలను బాపట్ల, చీరాల శాసనసభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధిస్తామని ఆయన చెప్పారు. ఈరోజు నుండి మత్స్యశాఖ పడవల రాకపోకలకు చర్యలు తీసుకోవాలని, స్థలం కొరకు ప్రతిపాదనలతో పాటు, మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని, జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి జట్టి నిర్మాణం చేపట్టాలని, రిటైనింగ్‌కు ప్రతిపాదనలు పంపాలని ఆయన మత్స్యశాఖ అధికారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఎస్పీ తుషార్ డ్యూటీ మాట్లాడుతూ, మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు.



**పులివెందులలో ప్రజాస్వామ్యం బతకడాన్ని**

# ఓర్చుకోలేకపోతున్న జగన్ రెడ్డి

**మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం**



నెల్లూరు, (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి వళ్లు బలిసి మాట్లాడుతున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విరుచుకుపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్ల తర్వాత తొలిసారిగా పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు కావడం, పోలింగ్ జరగడంతో ఓర్చుకోలేకపోతున్నారన్నారు. ఇవే చివరి ఎన్నికలు అని, కృష్ణారామ అని జపం చేసుకోవాలని, నరకానికి పోతారని అంటూ చంద్రబాబు నాయుడుపై నోరు పారేసుకోవడం జగన్ కుసంస్కారానికి అద్దంపడుతోందన్నారు. కుప్పం ఎన్నికల్లో అరాచకంతో గెలిచి ఆ రోజు కూడా చంద్రబాబు నాయుడు గురించి హేళనగా మాట్లాడారన్నారు. చంద్రబాబు ఏనాడూ జపం చేసుకుంటూ ఇంట్లో కూర్చోలేదన్నారు. అనుక్షణం లోకకళ్యాణం కోసం తపించారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల కోసం నిత్యం పోరాటం సాగిస్తున్నారన్నారు. క్రమశిక్షణ, కష్టపడేతత్వానికి మారుపేరైన చంద్రబాబు నాయుడు పేరెత్తే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. జగన్ రెడ్డితో పాటు ఆయన అనుచరుల్లో వళ్లు బలిసిన వారి సంగతి తేల్చే బాధ్యత యువనాయకుడు లోకేష్ చేపట్టారన్నారు. వైసీపీ పాలనలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా అరాచకాలు సృష్టించి నామినేషన్లు వేయలేని పరిస్థితి సృష్టించారన్నారు. వంగి కొబ్బరికాయ కొట్టలేని జగన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం బాధగా ఉందన్నారు. ఇంటర్నేషనల్ స్కామ్ లిక్కర్ కేసులో సిట్ రోజుకో అంశాన్ని వెలికితీస్తుండటంతో గందరగోళానికి గురవుతున్న జగన్ రెడ్డి నోటిపై అదుపు కోల్పోతున్నారన్నారు. రాజకీయాల్లోకి రావాలంటే నాయన చనిపోవాలి...సీఎం కావాలంటే చిన్నాయన హత్యకు గురవ్వాలనేవి జగన్మోహన్ రెడ్డి వ్యూహాలన్నారు. ప్రజాసేవలో ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు బ్యాక్ గ్రౌండ్ గురించి జగన్ రెడ్డి బ్యాక్ గ్రౌండ్ గురించి ప్రజలకు తెలుసన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, హద్దు మీరితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పని ఎమ్మెల్యే సోమిరెడ్డి హెచ్చరించారు.



నాయుడుపేట పట్టణంలో అన్నదాత సుఖీభవ, రైతు సంబర సభలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, రైతులు

# ఓటమి భయంతోనే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్

**టీడీపీ పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి**



పులివెందుల, (చైతన్యరథం): రీపోలింగ్ అడిగిన వాళ్ళే బాయ్‌కాట్ చేశామనడం విడ్డూరంగా ఉందని టీడీపీ నేత బీటెక్ రవి ఎద్దేవా చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక రిపోలింగ్‌పై బీటెక్ రవి స్పందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మీరు బాయ్ కాట్ చేయడం కాదు. జడ్పీటీసీ ఉప ఎన్నికలో ప్రజలే మిమ్మల్ని బాయ్ కాట్ చేశారన్నారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు. దానిని తట్టుకోలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఓటమి భయంతో రీపోలింగ్ జరపాలని వైసీపీ కార్యకర్తలతో ఎన్నికల సంఘానికి వందల మెయిల్స్ పెట్టించారన్నారు. వైసీపీనే 15 పోలింగ్ బూత్ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ అన్ని పరిశీలించి ఈ రెండింటికీ రిపోలింగ్ జరుపుతున్నారు. రిపోలింగ్ కూడా ప్రశాంతంగా జరిగిందన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమరాజ్యం!

## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



డోన్, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, డోన్ నియోజకవర్గంలో వేలాది మంది రైతులు ట్రాక్టర్లు ఎడ్లబండ్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి పట్టణ వీధుల గుండా జరిగిన ఈ ర్యాలీలో స్వయంగా ఎడ్ల బండిని తోలారు. రైతులపాటు ర్యాలీలో ఒక రైతు బిడ్డగా డోన్ శాసనసభ్యుడు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల నుంచి రైతులు ఆనందంతో పాల్గొన్నారు. ఆ తర్వాత, మార్కెట్ యార్డ్ వద్ద రైతు సంబర కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి ఆహారం అందించే, మన పంట పొలాలను పచ్చగా ఉంచే, ఎండలోనూ వానలోనూ కష్టపడే రైతు, మీ కష్టమే ఈ భూమికి ప్రాణం, మీ చెమటతోనే మన దేశం బతుకుతోందని మన కూటమి ప్రభుత్వం, రైతు కోసం కేవలం మాటలతో కాదు, చేతల్లో చూపించే కృషితో ముందుకు సాగుతోంది. అన్నదాత పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అందులో మొదటి విడతగా రూ. 7,000 మీ బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. ఇది మీ పంట సాగుకు, వ్యవసాయ అవసరాలకు తోడ్పడటమే కాకుండా, మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగిస్తుంది. ఈ డబ్బు మీ పంటకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికైనా, యంత్రాలు అద్దెకు తీసుకోవడానికైనా, లేదా మీ కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవడానికైనా ఉపయోగపడుతుందన్నారు.



కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ రీపోలింగ్ అనంతరం పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమీక్ష నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఇన్చార్జ్ బీటెక్ రవి తదితరులు

# చందాలివ్వలేదని ఎమ్మెల్యే దగ్గుపాటిపై విమర్శలా

## సీపీఐ రామకృష్ణ వ్యాఖ్యలపై టీడీపీ నేతల ధ్వజం



అనంతపురం, (చైతన్యరథం): భారత కమ్యూనిస్టు పార్టీ అర్థం మారిపోయిందని, ఇప్పుడు ఆ పార్టీని క్యాష్ పే ఇమ్మీడియట్లీగా చూస్తున్నారని అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పీఎల్ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టీడీపీ నేత కరీంలు మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేస్తున్న వ్యాఖ్యల మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ అంటే ఒక విలువలతో కూడిన పార్టీగా ఉండేదని. కొందరు నాయకులు ఆ అర్థాన్ని మార్చేస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 23 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన దగ్గుపాటి ప్రసాద్‌పై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారన్నారు. నగరంలో జరుగుతున్న మహాసభలకు చందాలు ఇవ్వలేదన్న కారణంతోనే ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ దయవల్ల గెలిచిన మీరు ఆ తర్వాత కనీసం డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. బుడబుక్కల వారు అంటూ ఒక కులాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారని.. అంటే ఆ కులం మీద అంత చిన్న చూపు ఉందా అని ప్రశ్నించారు. వేల మందికి పట్టాలు ఇచ్చామని చెప్పుకుంటున్న మీకు ఎన్ని ఓట్లు పడుతున్నాయో ఒకసారి తెలుసుకోవాలన్నారు. నగరంలో ఆయన చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరంతా ఎక్కడికి వెళ్లారని... అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురించి ఏ రోజైనా మాట్లాడారా అంటూ నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీలాంటి వారికి మాట్లాడే స్వేచ్ఛ కల్పించారని.. కానీ మా పైనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో సీపీఐ అడ్డం పెట్టుకొని మీ పార్టీ నాయకులు చేస్తున్న భూ అక్రమాల బండారాన్ని త్వరలోనే బయటపెడతామన్నారు. సీఎం చంద్రబాబు తో పాటు మా పార్టీ ఎమ్మెల్యేల గురించి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

## టీడీపీ నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబాలను ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీరాములు గత నెల 28న గుండెపోటుతో మరణించగా ఆరోజు పరిటాల శ్రీరామ్ వెళ్లి అయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచిగా, ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన మరణం తీరని లోటన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన భోగం లింగమయ్య గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. గ్రామంలో కీలక నాయకులను కోల్పోవడం బాధగా ఉందన్నారు. వారి కుటుంబాలకు పార్టీతో పాటు తాము కూడా అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత అన్నారు.



# రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్న సీఎం చంద్రబాబు

## వైసీపీ ప్రభుత్వ అప్పుల వల్ల ప్రతి కుటుంబంపై రూ.5లక్షల భారం
## స్థానిక ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు, సిద్ధం కావాలి
## ఎమ్మెల్యే సిందూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి





పుట్టపర్తి, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబంపై రూ. 5లక్షల భారం పడిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని అన్నారు. ఆమడ గూరు మండలం మహమ్మదాబాద్ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు కమ్మల నరేష్ , డైరెక్టర్లుగా నరసింహులు, చంద్రశేఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్‌తోపాటు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున కూటమి పార్టీల కార్యకర్తలు తరలివచ్చారు. ముందుగా మహమ్మదాబాద్ సర్కిల్ నుంచి చైతన్య రథం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, పాలకవర్గ సభ్యులు టీడీపీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి, రాజారెడ్డి నంజప్ప, నాగేంద్ర రెడ్డి, భాస్కర్, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామాంజీ, కుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతోపీఏసీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పార్టీలు తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతుగా నిలిచిన అభ్యర్థులను గెలిపించి మూడు పార్టీల జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల్లా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. సహకార సొసైటీ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేసిన కమ్మల నరేష్, డైరెక్టర్లు నరసింహులు, చంద్రశేఖర్‌లను ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోన శివప్రసాద్ డైరెక్టర్లు నంజప్ప, కంచి సురేష్ మస్తానమ్మ, నిజాంఖాన్, ఆమడ గురు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి కూటమి పార్టీల నాయకులు మేకల ఈశ్వర్, రాజారెడ్డి ,రమణారెడ్డి, నాగేంద్ర రెడ్డి, బోడెప్ప, శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి భాస్కర్, రామాంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, కుమార్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై అమెరికా ఆంక్షల వేళ

## - కేంద్రమంత్రి జైశంకర్ రష్యా పర్యటన



పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని, లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20, 21 తేదీల్లో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ, రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం

చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని ఢిల్లీ, మాస్కో నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదీన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

# స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్‌కు చేదు అనుభవం

## ఆయనను కాదని వైస్ చాన్స్‌లర్‌తో పట్టా తీసుకున్న విద్యార్థిని




తమిళనాడులోని మనోన్మణీయం సుందరనార్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి డిగ్రీ పట్టాలు అందిస్తుండగా విద్యార్థులంతా వరుసగా వచ్చి, వాటిని తీసుకుంటున్నారు. అయితే జీన్ జోసెఫ్ అనే ఓ విద్యార్థిని మాత్రం గవర్నర్ పిలుస్తున్నా పట్టించుకోకుండా పక్కనే ఉన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీని అందుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విద్యార్థిని గవర్నర్ పట్ల వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విధంగా ప్రవర్తించిన విద్యార్థిని జీన్ జోసెఫ్‌ను అధికార డీఎంకే పార్టీకి చెందిన నాగర్ కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్యగా గుర్తించారు. గవర్నర్‌కు అధికార డీఎంకే ప్రభుత్వానికి మధ్య ఉన్న భేదాభిప్రాయాల కారణంగా ఆమె ఉద్దేశపూర్వకంగానే స్టేజీపై ఈ విధంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. తమిళనాడు ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య కొంతకాలంగా అభిప్రాయ భేదాలు కొనసాగుతున్నాయి. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం. పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోనూ ఆయన తీరు మారలేదంటూ పిటిషన్లో పేర్కొంది. ఈ చర్యను రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది.

# ఢిల్లీలో వీధి కుక్కల తొలగింపు

## - ఆ తీర్పును పరిశీలిస్తా: సీజేఐ జస్టిస్ గవాయ్



ఎన్సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్టీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్లతో కూడిన ధర్మాసనం, 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. "ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా?" అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. "వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనది" అని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు.

## ఆధార్, ఓటర్ ఐడీలతో భారతపౌరులు కాదు



ఆధార్, పాన్, ఓటరు ఐడీ కార్డులు ఉన్నంత మాత్రాన ఆ వ్యక్తిని భారత పౌరుడిగా పరిగణించలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయుడికి బెయిల్ నిరాకరిస్తూ జస్టిస్ బోర్కర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పౌరసత్వ చట్టంలోని నిబంధనల ప్రకారమే దీనిని నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఆధార్, పాన్, ఓటరు ఐడీ కార్డులు ఆయా వ్యక్తుల గుర్తింపు లేదా సంబంధిత సేవలు పొందడం కోసం మాత్రమేనని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## ఆంక్షలు విధించిన అమెరికాలో ప్రధాని మోదీ పర్యటన



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల నిమిత్తం ప్రధాని మోదీఆ దేశానికి వెళ్లనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.జెలెన్స్కీ, మోదీ ఇటీవలే ఫోన్లో మాట్లాడుకున్న సంగతి తెలిసిందే. న్యూయార్క్ వేదికగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబరులో జరగనుంది. దీనికి ప్రపంచదేశాల నాయకులు హాజరుకానున్నారు. రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు. ఈ క్రమంలో భారత్‌పై 25శాతం సుంకాలు విధించిన ట్రంప్ దాన్ని 50శాతానికి పెంచారు. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. మిగిలిన 25శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనికి ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూఢిల్లీ చర్చలు జరుపుతోంది.

# ఐటీ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

## అంతరాయాల మధ్య మరో రెండు బిల్లులకు కూడా



ఆదాయపు పన్ను (ఐటీ ) చట్టం-1961లో అనేక మార్పులతో తీసుకువచ్చిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. లోక్ సభ ఇప్పటికే దీనికి సమ్మతి తెలపగా రాజ్యసభ కూడా మంగళవారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఆదాయపు పన్ను బిల్లు 2025, పన్ను చట్టాల (సవరణ) బిల్లు 2025లను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. పాత చట్టంలో కొన్నింటికి కాలం చెల్లడంతో కొత్తది తీసుకురావాల్సి వచ్చిందని ఆమె వివరించారు. దీనిలో కొత్తగా ఎలాంటి రేటు ప్రవేశపెట్టడం లేదని, కొన్ని పదాలను సరళతరం చేశామని చెప్పారు. ఇలాంటి ముఖ్యమైనవాటిపై చర్చలోనూ విపక్షం పాల్గొనక పోవడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. జాతీయ క్రీడల బిల్లుకు, యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లుకు కూడా రాజ్యసభ సమ్మతి లభించడంతో ఇవి పార్లమెంటు ఆమోదం పొందినట్లయింది. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ విపక్షనేత మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. ఎస్ఐఆర్ అంశంపై విపక్షాల నినాదాలతో లోక్‌సభలో కార్యకలాపాలకు పలుమార్లు అంతరాయం వాటిల్లింది. విపక్షాలు వివిధ పత్రాలను చించి సభాపతి స్థానం వైపు విసిరారు. ఇది సభాపతిని అవమానించడమే అవుతుందని కేంద్రమంత్రి రిజిజు ఆక్షేపించారు.

**రెండు బిల్లులకు పచ్చజెండా**

అంతరాయాల మధ్యే రెండు బిల్లుల్ని లోక్‌సభ ఆమోదించింది. వాటిలో ఒకటి 'గనులు, ఖనిజాల (అభివృద్ధి-నియంత్రణ) సవరణ బిల్లు 2025' కాగా రెండోది 'భారతీయ ఓడరేవుల బిల్లు 2025, దివాళాకు సంబంధించి న నియమావళిని సవరించే బిల్లును నిర్మల ప్రవేశపెట్టారు. తర్వాత సభవాయిదా పడింది. స్వాతంత్ర్య వేడుకల దృష్ట్యా 5రోజుల సెలవుల తర్వాత పార్లమెంటు ఈ నెల 18న తిరిగి సమావేశం కానుంది. 'జమిలి' బిల్లుల్ని పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ తన నివేదిక సమర్పించడానికి గడువును

# భారత్.. ఏమాత్రం తగ్గట్లేదు!

## అమెరికా టారిఫ్‌ల పెంపుపై ట్రెజరీ కార్యదర్శి స్కాట్



రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపడం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. సుంకాలు విధించినప్పటికీ వాణిజ్య చర్చల విషయంలో భారత్ కాస్త కూడా వెనక్కి తగ్గడం లేదన్నారు. దీనివల్ల చర్చలు నెమ్మదిగా సాగుతున్నట్లు పేర్కొన్నారు. భారత్ సహా స్విట్జర్లాండ్, ఇతర దేశాలతో పెద్ద పెద్ద వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరగబోతున్నాయన్నారు. అక్టోబర్ చివరి నాటికి న్యూఢిల్లీ సహా అన్ని ముఖ్యమైన దేశాలతో చర్చలు ముగిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ట్రంప్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే 25శాతం సుంకాలను విధించిన ఆయన.. దానిని 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, ట్రంప్ టారిఫ్లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ న్యూఢిల్లీతో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ ఇప్పటికే స్పష్టం చేశారు.

అమెరికా పెంచిన సుంకాలు అమల్లోకి రాకముందే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల నిమిత్తం ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అక్కడ వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్‌తో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రష్యా అమ్మేసిన అలస్కాలో

# ట్రంప్-పుతిన్ భేటీ




రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్నారు. ఈ చారిత్రక సమావేశానికి అమెరికా రాష్ట్రం అలాస్కా వేదిక కానుంది. భౌగోళికంగా, వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన ఈ ప్రాంతాన్ని గతంలో రష్యానుంచే అమెరికా కొనుగోలు చేయడం విశేషం. అలాస్కాలో గతంలో అనేకమంది ప్రపంచ నేతలు పర్యటించినప్పటికీ.. తొలి రష్యా అధ్యక్షుడిగా పుతిన్ నిలువనున్నారు.

***గతంలో ప్రముఖుల పర్యటన..***

1971లో జపాన్ చక్రవర్తి హిరోహిటో అలాస్కాలో అడుగుపెట్టారు. ఆయనకు అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ స్వాగతం పలికారు. 1984లో ఫెయిర్ బ్యాంక్‌లోని ఎయిర్‌పోర్టులో పోప్ జాన్ పాల్-2తో నాటి అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ భేటీ అయ్యారు. వీరిని చూసేందుకు వేలాది ప్రజలు తరలివచ్చారు. 2015లో అధ్యక్షుడు బరాక్ ఒబామా అలాస్కాలో పర్యటించారు. ఈ ప్రదేశంలో అడుగుపెట్టిన. తొలి అమెరికా అధ్యక్షుడు కూడా ఆయనే కావడం విశేషం. 2017లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ యాంకరేజ్‌లో పర్యటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తోన్న రష్యాకు వ్యతిరేకంగా ఇక్కడ నిరసనలు వెల్లువెత్తాయి. పుతిన్ చర్యలకు వ్యతిరేకంగా స్థానిక చట్టసభలు కూడా తీర్మానాలు చేశాయి. ఇటువంటి ప్రాంతంలో పుతిన్-ట్రంప్ సమావేశం నిర్వహించడం ఆసక్తిగా మారింది.

1853-1856 మధ్య క్రిమియా యుద్ధంలో దారుణంగా దెబ్బతిన్న రష్యా.. ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. దీంతో రష్యా జార్ చక్రవర్తి అలెగ్జాండర్-2 అలాస్కాను అమ్మేయాలన్న నిర్ణయానికి వచ్చారు. తన శత్రువైన బ్రిటన్‌కంటే.. అమెరికాకు అమ్మటానికి మొగ్గుచూపారు. ఓ బృందం అలాస్కాకు వెళ్లి సర్వే చేసి దాని ఖరీదును లక్ష డాలర్లుగా అంచనా వేసింది. చివరకు సుమారు 36.5 కోట్ల ఎకరాల భూమిని కేవలం 72 లక్షల డాలర్లకు రష్యా అమ్మేసింది. 1867 అక్టోబరులో అయిష్టంగానే కొన్నప్పటికీ 20వ శతాబ్దంలో దాని ప్రాముఖ్యతను అమెరికా గుర్తించింది. 1959లో అమెరికాలో 49వ రాష్ట్రంగా ఆవిర్భవించిన అలాస్కా సహజ వనరులతో అగ్రరాజ్యానికి 'బంగారు కొండ'గా నిలుస్తోంది. భౌగోళికంగా వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ఈ రాష్ట్రం రెండో ప్రపంచ యుద్ధం జరిగిన ఒకే ఒక ఉత్తర అమెరికా ప్రాంతంగా నిలిచింది. బేరింగ్ జలసంధిలో ఉన్న లిటిల్ డయోమెడ్ ద్వీపం నుంచి రష్యాలోని బిగ్ డయోమెడ్ కేవలం 5 కి.మీ దూరంలోనే ఉంది. ఇక్కడనుంచి చూస్తే రష్యా కనిపిస్తుందని 2008 అధ్యక్ష ఎన్నికల సమయంలో మాజీ గవర్నర్ సారా పాలిన్ చెప్పిన మాటలపై అప్పట్లో జోకులు పేలాయి.

## కఠినమార్గంలో అలస్కాకు..

# ఖండాలను దాటి శాంతి చర్చలకు పుతిన్

### దక్షిణార్థగోళంపై ఆంక్షల అడ్డు - చుకోట్కా ద్వీపకల్పం నుంచి అమెరికాలోకి..



చుట్టుపక్కల మొత్తం ప్రత్యర్థి దేశాలే. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్ట్ వారెంట్. అయినా.. ఖండాలను దాటి శాంతి చర్చల్లో పాల్గొనేందుకు రష్యా అధినేత పుతిన్ సిద్ధమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు ఆయన అలాస్కా యాంకరేజ్‌లోని ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి వెళ్లనున్నారు. ఇరు దేశాల సంబంధాల్లో ఇదో కీలక ఘట్టం కానుంది. 2022లో ఉక్రెయిన్ యుద్ధం మొదలైన నాటినుంచి నాటో దేశాలు తమ గగనతలాలను రష్యా వాడుకోకుండా మూసివేశాయి. అమెరికా, కెనడా, నార్వే, ఐరోపా సమాఖ్య దేశాలు వీటిలో ఉన్నాయి. ఇక రష్యా కూడా దాదాపు 30కి పైగా దేశాల విమానాలు తమ గగనతలంలోకి రాకుండా నిషేధం విధించింది. ఇలాంటి పరిస్థితుల్లో పుతిన్ ప్రయాణించాల్సిన విమానం పశ్చిమార్థగోళం నుంచి ఉన్న మార్గాన్ని పూర్తిగా మర్చిపోవాల్సిందే. దీంతో పుతిన్ విమానం రష్యా-అమెరికా మధ్య ఉన్న బేరింగ్ జలసంధిపై నుంచి ప్రయాణించే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. తమ గగనతలంలోకి రష్యా అధినేత విమానం ప్రవేశించేందుకు అనుమతినిచ్చింది. రష్యా మారుమూల ప్రదేశమైన చుకోట్కా ద్వీపకల్పంనుంచి పుతిన్ విమానం రానుంది. బేరింగ్ జలసంధి వద్ద రష్యా-అమెరికా ప్రధాన భూభాగాలు కేవలం 88 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఇక అలాస్కాకు చెందిన లిటిల్ డైమెడ్, మాస్కోకు చెందిన బిగ్ డైమెడ్ దీవుల మధ్య దూరం కేవలం మూడు మైళ్లే. కోల్డ్‌వార్ సమయంలో రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్ ప్రభుత్వం ఈ ప్రదేశాన్ని ఐస్ కర్టెన్‌గా అభివర్ణించేది. అలాస్కాలో అమెరికా కమాండ్ సెంటర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, లాజిస్టిక్స్ హబ్స్ ఉన్నాయి. ఉత్తర అమెరికాను ముప్పుల నుంచి హెచ్చరించే 'ది నార్త్ వార్నింగ్ సిస్టమ్' ప్రధాన కేంద్రం ఇక్కడే ఉంది. అమెరికా, కెనడాలు సంయుక్తంగా దీనిని నిర్వహిస్తున్నాయి. ఇక్కడ అత్యాధునిక యుద్ధవిమానాలైన ఎఫ్-22 రాప్టర్లు ఉన్నాయి. యాంకరేజ్‌లోని ఎల్మెండార్ఫ్- రిచర్డ్సన్ సైనిక స్థావరంలో దాదాపు 32 వేలమంది ఉన్నారు. దీనిని సందర్శించిన తొలి రష్యా అధ్యక్షుడిగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

అలాస్కా వేదికగా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న ట్రంప్ ఆలోచనపై విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. అలాస్కాను అమెరికాకు అమ్మేసిన అంశాన్ని రష్యా అధినేత లేవనెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. భూభాగాలు మారడంలో తప్పు లేదని.. తాము అలాస్కాను అమెరికాకు ఇవ్వగా లేనిది.. ఉక్రెయిన్ భూభాగం మాకు వదులుకోవచ్చుగా అని పుతిన్ వాదించే అవకాశం ఉందని.. బ్రిటన్ మాజీ దౌత్యవేత్త నిగెల్ గౌల్డ్ డెవిస్ సైన్యూస్ వద్ద పేర్కొన్నారు.

# వేర్పాటువాదుల దుశ్చర్య

### అమెరికాలో హిందూ ఆలయంపై దాడి



అమెరికాలోని హిందూ ఆలయంపై వేర్పాటువాదులు దాడికి పాల్పడ్డారు. ఇండియానా రాష్ట్రం జాన్సన్ కౌంటీలోని అక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ వేర్పాటువాదులు దాడికి పాల్పడినట్టు ది హిందూ అమెరికన్ ఫౌండేషన్ 'ఎక్స్'లో పేర్కొంది. ఖలిస్థానీకి మద్దతుగా, భారత్‌కు వ్యతిరేకంగా దేవాలయంపై పలు ద్వేషపూరిత నినాదాలు రాశారని వెల్లడించింది. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఇటువంటి ద్వేషపూరిత విధ్వంసాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపింది. ఈ ఏడాదిలో అమెరికాలోని హిందూ దేవాలయాలపై ఇది నాలుగో దాడిగా నిర్వాహకులు పేర్కొన్నారు. మళ్లీ ఇటువంటి దాడులు జరగకుండా ఆలయం వద్ద భద్రత ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేశామని స్థానిక పోలీసులు వెల్లడించారు. ఘటన వెనుక భారత వ్యతిరేక శక్తుల హస్తం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులపై హిందూ అమెరికన్ ఫౌండేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. యూఎస్‌లోని హిందూ దేవాలయాలకు తగిన భద్రత కల్పించాలని స్థానిక అధికారులకు విజ్ఞప్తి చేసింది. మార్చిలో ఇదేవిధంగా దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ ప్రసిద్ధ హిందూ దేవాలయంపై దాడి జరిగినట్టు పేర్కొంది.

# కిమ్‌కు పుతిన్ ఫోన్

- ట్రంప్‌తో భేటీ నేపథ్యంలో వ్యూహాత్మక అంశాలపై చర్చ
- ఉక్రెయిన్‌పై యుద్ధ సహాయానికి ప్రత్యేక ధన్యవాదాలు



శాంతి చర్చల కోసం అమెరికాలో అడుగుపెట్టనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఉత్తరకొరియా అధికారిక మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. తమ ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు దృఢంగా నిశ్చయించుకున్నారని తెలిపింది. కీవ్‌తో యుద్ధానికి సైనికులను పంపినందుకు కిమ్‌కు పుతిన్ కృతజ్ఞతలు తెలిపారని వెల్లడించింది. కిమ్ సైనికుల ధైర్య సాహసాలు, ప్రాణ త్యాగాలను పుతిన్ ప్రశంసించినట్టు వివరించింది. కుర్స్క్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో వారి సహకారం చాలా ఉందని చెప్పినట్టు పేర్కొంది. ట్రంప్ భేటీకి సంబంధించిన వివరాలను తమ అధ్యక్షుడు కిమ్ పంచుకున్నారని రష్యన్ మీడియా తెలిపింది. ఇటీవలి కాలంలో రష్యా- ఉత్తరకొరియాలు తమ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి. మాస్కో సైన్యానికి మద్దతుగా దళాలను పంపించడంతో పాటు కిమ్ ఆయుధాలనూ సరఫరా చేశారు. గతేడాది ఇరుదేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కూడా జరిగింది.

ట్రంప్ భేటీ నేపథ్యంలో ఉక్రెయిన్ నియంత్రణలో ఉన్న దొనెట్స్క్‌లోని మిగిలిన 30 శాతం భూభాగాన్ని తమకు అప్పగించాలని పుతిన్ ప్రతిపాదనలు చేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందిస్తూ.. దాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఆ ప్రాంతాన్ని వదులుకునేది లేదని, అలా చేస్తే భవిష్యత్తులో మాస్కో దాడులకు ఆ ప్రాంతం కీలకంగా మారుతుందన్నారు. పుతిన్ తమ దేశంలో ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నట్టు తనకు అనిపిస్తోందని జెలెన్స్కీ ఆరోపించారు. కాగా.. పుతిన్‌తో భేటీకి ముందే ట్రంప్‌తో మాట్లాడేందుకు జెలెన్స్కీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అలాస్కా వేదికగా ఆగస్టు 15న పుతిన్, ట్రంప్ భేటీ కానున్నారు. సమావేశంలో రష్యా-ఉక్రెయిన్ల మధ్య కచ్చితంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి ఉంటుందంటూ సంకేతాలిచ్చారు. ఈ ప్రకటనపై జెలెన్స్కీ మండిపడ్డారు. తమ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోమన్నారు.

# టాప్ లేపిన టీమిండియా క్రికెటర్లు

## - వన్డే ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్ల హవా




ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా క్రికెటర్లు సత్తా చాటారు. టాప్ స్థానాలు దక్కించుకున్నారు. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐసీసీ ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను ప్రక టించింది. ఇక, టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ ఈ జాబి తాలో రెండో స్థానంలో నిలిచాడు. రోహిత్ ఖాతాలో 756 పాయిం ట్లు ఉన్నాయి. నిజానికి ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ వన్డేలు ఆడలేదు. అయితే వన్డే ర్యాంకింగ్స్‌లో ఇప్పటివరకు రెండో స్థానంలో ఉన్న పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజామ్ వెస్టిండీస్‌తో తాజాగా జరిగిన వన్డే టోర్నీలో విఫలమ య్యాడు. దీంతో బాబర్ 751 పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయాడు. రోహిత్ రెండో స్థానానికి ఎగబాకాడు. ఇక, కింగ్ కోహ్లీ వన్డే ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఖాతాలో 736 పాయింట్లు ఉన్నాయి. అలాగే, యువ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ (708 పాయింట్లు) ఎనిమిదో స్థానంలోనూ, కేఎల్ రాహుల్ 15వ స్థానంలోనూ నిలిచారు. ఐసీసీ ప్రకటించిన ఈ వన్డే ర్యాంకింగ్స్‌లో ముగ్గురు భారత క్రికెటర్లు టాప్-5లో నిలవడం విశేషం. కాగా, టీమిండియా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టులు, టీ-20లకు రిటైర్మెంట్ ప్రకటించి ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతు న్నారు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌లో వీరిద్దరూ ఎలా ఆడతారనేది ఆసక్తికరంగా మారింది.

## పోల్‌వాల్ట్‌లో మరో ప్రపంచ రికార్డు

### డుప్లాంటిస్ సరికొత్త చరిత్ర




బుడాపెస్ట్: పోల్‌వాల్ట్ కింగ్ అర్మాండ్ డుప్లాంటిస్ మరోసారి అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. పోల్‌వాల్ట్‌లో మళ్లీ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. మంగళవారం ఇక్కడ జరిగిన ఇస్త్వాన్ గ్యులాయ్ మెమోరియల్ మీట్‌లో డుప్లాంటిస్.. 6.29 మీటర్ల దూరంతో కొత్త ప్రపంచ రికార్డు నమోదు చేశాడు. ఈ ఏడాది జూన్‌లో సొంతగడ్డపై జరిగిన స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్‌లో నమోదుచేసిన ప్రదర్శన (6.26 మీ.)కు ఇది ఓ సెంటీ మీటర్ అదనం. ఓవరాల్‌గా డుప్లాంటిసకు ఇది 13వ ప్రపంచ రికార్డు కావడం విశేషం. 25 ఏళ్ల డుప్లాంటిస్.. తన కెరీర్‌లో ఇప్పటికే రెండు ఒలింపిక్ స్వర్ణాలు, రెండు ప్రపంచ చాంపియన్‌షిప్ స్వర్ణాలు గెలిచాడు.

## కారు కొన్న ఆనందం ఆవిరి

### ఆకాశ్‌దీప్‌కు రవాణా శాఖ నోటీసులు




లఖ్‌నవూ: భారత పేసర్ ఆకాశ్‌దీప్ ఎంతో ఇష్టపడి కొనుక్కున్న ఫార్చ్యూనర్ కారు కారణంగా వివాదంలో చిక్కుకున్నాడు. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ లేకుండానే ఆ వాహనాన్ని తిప్పుతున్నందుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ అతడికి నోటీస్ జారీ చేసింది. నిబంధనల ప్రకారం ప్రతీ కొత్త వాహనం హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్‌తోనే బయటికి రావాలి. మరోవైపు కారును రిజిస్ట్రేషన్ లేకుండానే అప్పగించినందుకు డీలర్ సన్నీ మోటార్స్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో పాటు నెలరోజుల నిషేధం విధించింది.

## నాలుగోసారి గిల్‌కు ఐసీసీ అవార్డు



న్యూఢిల్లీ: ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనలో పరుగుల వరద పారించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. జూలై నెలకు గాను గిల్ ఈ అవార్డును అందుకోనున్నాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్‌లను అధిగ మించి గిల్ ఈ పురస్కారాన్ని దక్కించుకున్నాడు. ఇక ఈ అవార్డుకు ఎంపికవ డం గిల్‌కిది నాలుగోసారి. ఈ క్రమంలో అత్యధికసార్లు అవార్డు గెలుచుకున్న తొలి క్రికెటర్‌గా గిల్ సరికొత్త రికార్డు సృష్టించాడు.

## గిల్ రాకతో సంజూకు చోటెక్కడ?

### ఆసియాకప్ టీ20లో అనుమానమే



టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఆసియాకప్ టీ20 జట్టులో చోటు దక్కడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. దీంతో అతను ఏడాది విరామం తర్వాత పొట్టి ఫార్మాట్ ఆడబోతుండడంతో పాటు జట్టు వైస్ కెప్టెన్‌గానూ మారే అవకాశం ఉంది. అయితే, తన కెరీర్‌లో ఆడిన 21 మ్యాచ్‌ల్లో గిల్ ఓపెనర్‌గానే బరిలోకి దిగాడు. దీంతో ఆసియాకపలోనూ అతను అభిషేక్ శర్మకు జతగా ఇన్నింగ్స్ ఆరంభించవచ్చు. అదే జరిగితే ఇప్పటిదాకా ఓపెనర్‌గా ఆడుతున్న సంజూ శాంసన్ పరిస్థితి ఏమిటన్న చర్చ మొదలైంది. భారత్ తరఫున 14 టీ20ల్లో టాపార్డర్‌లో బరిలోకి దిగిన శాంసన్ 182.20 స్ట్రయిక్ రేట్‌తో 512 పరుగులు సాధించాడు. అంతేకాకుండా ఓ క్యాలెండర్ ఏడాదిలో భారత్ తరఫున మూడు సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు. ఇవన్నీ అతను ఓపెనర్‌గా సాధించినవే. ఇలాంటి నేపథ్యంలో శాంసన్‌ను మరో స్థానంలో ఆడించడం ఎంతమేరకు సబబనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**మూడో స్థానం తప్పదా?**

శాంసన్ కెరీర్‌లో భారత్ తరఫున మూడు టీ20ల్లో మాత్రమే వన్‌డౌన్‌లో దిగాడు. అయితే ఓవరాల్‌గా ఈ ఫార్మాట్‌లో అతడికి మూడో స్థానంలో 133 ఇన్నింగ్స్ ఆడిన అనుభవముంది. 3 సెం చరీలతో 4,136 పరుగులు సాధించాడు. అందుకే ఆసియాకపలో గిల్, అభిషేక్‌తో ఓపెనింగ్ చేయిస్తే ఆ తర్వాత స్థానంలో శాంస న్‌ను ఆడించడం ఉత్తమం. లేని పక్షంలో అతడికి బెర్త్ కష్టమే అవుతుంది. సహజంగా కెప్టెన్ సూర్యకుమార్ నెంబర్ 4లో వస్తుం టాడు. తిలక్, హార్దిక్ ఆ తర్వాత వస్తారు కాబట్టి శాంసన్‌కు ఓపె నర్‌గా కాకుంటే వన్‌డౌన్ స్థానమే సరిపోతుంది. ఇక, ఈ టోర్నీ కోసం శాంసన్ తన సన్నాహకాలను ఆరంభించాడు. మంగళవా రం తిరువనంతపురంలోని ఓ స్టేడియంలో కేరళ పోలీస్‌లతో కలి సి ప్రాక్టీస్ చేసిన ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు.

## క్రీడా బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

### *రాజ్యసభలోనూ పాస్ - స్వాగతించిన ఎంపీ పీటీ ఉష*

న్యూఢిల్లీ: చారిత్రక జాతీయ క్రీడా పాలన బిల్లుకు ఉభయ సభ ల ఆమోదం లభించింది. లోక్‌సభలో నెగ్గిన 24 గంటల తర్వాత రాజ్యసభలో కూడా బిల్లు పాసైంది. రాష్ట్రపతి ఆమోదంతో త్వరలో చట్టరూపం దాల్చనుంది. జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లుకు కూడా పార్లమెంట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు నిరసనగా విపక్షాలు వాకౌట్ చేసిన సమయం లో కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ బిల్లును మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. 20 దేశాల్లో క్రీడా చట్టాలున్నాయి. భారత్‌ను 21వ దేశంగా నిలపమని కోరుతున్నా నని సభలో చర్చ సందర్భంగా మాండవీయ వ్యాఖ్యానించారు. కొత్త బిల్లు కారణంగా పరిపాలనలో పారదర్శకత పెరుగు తుందని తెలిపారు. అంతేకానీ ప్రభుత్వ నియంత్రణ, జోక్యం ఏ మాత్రం ఉండవని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం బలప్రదర్శనతో బిల్లును పాస్ చేసుకొందని కాంగ్రెస్ పార్టీ నేత జైరాం రమేష్ విమర్శించారు. ఇది బీసీసీఐకి మేలు చేసేలా ఉందని ఎక్స్‌లో పోస్టు చేశారు. క్రీడా బిల్లును భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షు రాలు, ఎంపీ పీటీ ఉష స్వాగతిం చింది. 2036 ఒలింపిక్స్ ఆతి థ్యానికి భారత్ బిడ్ వేసేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో సరైన దిశగా అడుగులు పడుతు న్నాయని పేర్కొంది. ఈ క్షణం కోసమే తాను ఎదురుచూస్తున్న ట్టు సభలో తెలిపింది. దేశ క్రీడారంగంలో నూతన బిల్లు ఓ మైలురాయి అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కే ప్రశంసించాడు.

## యువ క్రికెటర్లూ..హద్దు మీరొద్దు!

జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంటే విదేశీ క్రికెటర్లతో మ్యాచులు ఆడాలి. అలాంటప్పుడు బ్యాటర్‌ను ఔట్ చేసిన ఆనందంలో కాస్త అతిగా సంబరాలు చేసుకున్నా అభిమానులూ పెద్దగా పట్టించుకోరు. తీసింది ప్రత్యర్థి వికెట్టే కదా అని సంతోషపడతారు. అయితే వీటిని గమనిస్తూ ఉండటానికి ఐసీసీ క్రమశిక్షణ కమిటీ నిత్యం అలర్ట్‌గా ఉంటుంది. 'ఓవర్ గా అనిపిస్తే దానికి తగినట్టుగా 'శిక్ష' వేస్తుంది. ఇటీవల దేశవాళీలోనూ అలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకోవడం. ఆందోళన కలిగించే అంశమే. ఎందుకంటే అంతర్జాతీయ క్రికెట్ అంటే పెద్దగా పరిచయం ఉండదు. అదే డొమెస్టిక్‌కు వచ్చేసరికి.. ఆటగాళ్లంతా మళ్లీ కలిసి ఆడాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయినా సరే, తమ 'టెంపర్‌ను మాత్రం అదుపులోకి పెట్టుకోలేకపోతున్నారు. ఐపీఎల్‌తో పాటు దేశవాళీ లీగుల్లోనూ కొందరు ప్లేయర్లు ఇలాంటి వివాదాలకు కేంద్రబిందువుగా మారిపోయారు. తాజాగా హర్షిత్ రాజా వార్తల్లోకెక్కగా.. ఇంతకుముందు దిగ్వేక్ గారి పేరు ప్రముఖంగా వినిపించింది.

టీమిండియాకు ఇటీవలే ఎంపికైన యువ పేసర్ హర్షిత్ రాజా దేశవాళీ క్రికెట్లో చాలా దూకుడుగా ఉంటాడు. అతడి సంబరాలను ఐపీఎల్లోనూ చూశాం. 2001 ఎడిషన్లో హైదరాబాద్ ట్యాటర్ మయాంక్ అగర్వాల్ను ఔట్ చేసిన తర్వాత 'ఫ్లైయింగ్ కిస్' ఇచ్చి హాట్ టాపిక్గా మారాడు. ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ పోరులోనూ ఇలాంటి పొరపాటు చేసి ఓ మ్యాచ్ నిషేధం. ఎదుర్కొన్నాడు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్లోనూ బ్యాటర్ను పెవిలియను పంపాడ అత్యుత్సాహం ప్రదర్శించి 'జరిమానా' ఎదుర్కొన్నాడు. ఆర్టికల్ 25 లెవల్ 1 నేరం కింద అతడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం ఫైన్ పడింది. వెస్ట్ ఢిల్లీ లయన్స్ జట్టు బ్యాటర్ ఆయుష్ డొసేజాను. క్లీన్ బౌల్డ్ చేశాడు. అతడి బంతి దెబ్బకు స్టంప్ విరిగిపోవడం గమనార్హం. దీంతో రాజా నేడదు - బ్యాటర్ను వెళ్లిపో అంటూ చేయితో సైగలు చేశాడు. ఫలితంగా అతడి తీరుపై విమర్శలు చెల్లువెత్తాయి.

# ప్రతి సీన్ ఎంజాయ్ చేశా

రజనీకాంత్ 'కూలీ' కోసం ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. "ఇండస్ట్రీలో 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు. రేపు విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది" అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు.



### ప్రీసేల్ బుకింగ్స్‌లో రికార్డు..

లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటినుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

### స్పీడ్ పెంచిన రజనీ

లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన కూలీ విడుదల కాకముందే.. రజనీ మరో ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినట్లుగా తెలుస్తోంది. ప్రముఖ డైరెక్టర్ కమ్ యాక్టర్ శశికుమార్ ఇటీవల 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు. అయితే, ఆయన తన నెక్స్ ప్రాజెక్ట్‌కు డైరెక్టర్‌గా ఉండాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఆయన రజనీకాంత్ కోసం కథను రాసుకున్నాడట. కథను రజనీకి కొంతమేర వినిపించగా, తలైవా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇప్పుడు రజినీ కోసం కథను పూర్తిగా రెడీ చేసి సినిమాను పట్టాలెక్కించాలని శశికుమార్ ప్లాన్ చేస్తున్నాడు. కాగా, రజినీకాంత్ తన నెక్స్ చిత్రం 'జైలర్ 2'ని దర్శకుడు నెల్సన్ డైరెక్షన్‌లో తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

# పుష్ప జాతర పాటకు బాలయ్య స్టెప్పులు



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప-2' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ డైరెక్ట్ చేసిన సినిమాలో అల్లు అర్జున్ తన నట విశ్వరూపాన్ని చూపించాడు. ఇక బన్నీ అందరినీ అబ్బురపరుస్తూ 'జాతర' సాంగ్‌లో గంగమ్మ తల్లి గెటప్‌లో కనిపించాడు. ఆ పాటకు థియేటర్లు ఊగిపోయాయి. బన్నీ చేసిన స్టెప్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. అయితే, ఇప్పుడు బన్నీ చేసిన ఈ పాటకు మరో స్టార్ హీరో, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తనదైన స్వాగ్‌తో స్టెప్పులు వేశాడు. మాల్దీవుల్లో ఓ ఫ్యామిలీ సంగీత్‌లో భాగంగా జరిగిన వేడుకలో బాలయ్య పుష్ప-2 జాతర సాంగ్‌కు చిందులేశారు. ఆయనతో పాటు అల్లు అరవింద్ కూడా ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం బన్నీ ఫ్యాన్స్‌తోపాటు నందమూరి ఫ్యాన్స్ ఈ వీడియోను షేర్ చేస్తూ.. పుష్ప పాటకు సింహం డ్యాన్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# 'పరదా'పై కన్ఫిడెంట్‌గా ఉన్నా



టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'పరదా' రిలీజ్‌కు రెడీ అయ్యింది. సినిమాను దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేస్తుండగా.. అందాల భామ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుందనే చెప్పాలి. ఇక సినిమాను ఓ సామాజిక అంశంతో దర్శకుడు తెరకెక్కించినట్టు టీజర్, ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. సినిమా కథపై చిత్ర యూనిట్ పూర్తి ధీమాగా ఉంది. అందుకే చిత్ర ప్రమోషన్స్‌ను తామే నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. అయితే ఇదే విషయంపై తాజాగా అనుపమ కూడా క్లారిటీ ఇచ్చింది. తమ సినిమా కంటెంట్‌పై తాము పూర్తి నమ్మకంగా ఉన్నామని.. అందుకే పీఆర్ ప్రమోషన్స్ కాకుండా తామే చేసుకుంటున్నామని ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. దీంతో సినిమాపై ఆమె ఎంత కాన్ఫిడెంట్‌గా ఉందో అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రాన్ని ఆగస్టు 22న గ్రాండ్ రిలీజ్ చేస్తుండగా.. యూఎస్‌లో ఆగస్టు 21న ప్రీమియర్స్ వేస్తున్నారు.

# ప్రీతి.. అందరికీ నచ్చుతుంది




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 'కూలీ' హంగామా కొనసాగుతోంది. అగ్రకథానాయకుడు రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ప్రీతి పాత్రలో శ్రుతి హాసన్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'కూలీ' చిత్రం రజనీకాంత్ అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తుందని జోష్ పెంచారు. "ఇందులో అగ్రహీరోలు రజనీకాంత్, నాగార్జున, ఆమిర్‌ఖాన్ ఇలా ఎంతోమంది ఉన్నారు. నా పాత్రకు గుర్తింపు ఉండదేమోననే భయం లేదు. ఎందుకంటే లోకేశ్ ఈ సినిమాను అద్భుతంగా రూపొందించారు. ప్రతి పాత్రకు న్యాయం చేసే విధంగా స్క్రిప్ట్ రాశారు. అందరి పాత్రలు భిన్నంగా ఉంటాయి. రజనీకాంత్‌తో వర్క్ చేస్తూ ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆయన సెట్లో ఉంటే సందడిగా ఉంటుంది. ఆయనను చూడటమే ఒక అద్భుతం" అన్నారు. "తెరపై ప్రీతిని చూసేందుకు అందరిలాగే నేను ఎదురుచూస్తున్నా. 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్'వంటి సినిమాలతో వరుస విజయాలు సొంతం చేసుకున్న లోకేశ్.. 'కూలీ'తో మరోసారి ఆశ్చర్యపరుస్తారు. ఆయన సినిమాల్లో ప్రేక్షకులకు నచ్చే యాక్షన్, భావోద్వేగాలతోపాటు వినోదానికీ లోటుండదు. 'కూలీ' ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గదు. ప్రీతి పాత్ర మహిళలందరికీ నచ్చుతుంది" అని శ్రుతి ధీమా వ్యక్తం చేశారు.

# సూపర్‌మ్యాన్.. ఇక ఓటీటీలో



డీసీ యూనివర్స్‌లోని 'సూపర్ మ్యాన్' చిత్రాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 1948 నుంచి అలరిస్తూ బాక్సాఫీసు వద్ద రికార్డులు సృష్టించాయి. ఈ ఫ్రాంఛైజీలో ఇటీవల 'సూపర్‌మ్యాన్' మూవీ వచ్చి ఆకట్టుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని తెలుపుతూ దర్శకుడు జేమ్స్ గన్ పోస్ట్ పెట్టారు. ఈ శుక్రవారం సూపర్ మ్యాన్ మీ ఇళ్లకు వస్తున్నాడని పేర్కొన్నారు. ఈలోపు థియేటర్లో అందుబాటులో ఉంటే చూసేయండి అని కూడా కాప్షన్ పెట్టారు. అంటే –ఈ సినిమా ఓటీటీకి వచ్చేస్తోందన్న మాట. సినిమా ఆగస్టు 15న ఓటీటీకి రానున్నట్టు అర్థమవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియో, యాపిల్ టీవీల్లో ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. సూపర్‌మ్యాన్ చిత్రంలో డేవిడ్ కొరెన్స్‌వెట్, రేచల్ బ్రోస్నహెన్, నికోలస్ హోల్ట్ ముఖ్యపాత్రలు పోషించిన వారిలోఉన్నారు.

# ఆ రోజును లైఫ్‌లో మర్చిపోను



మొదటిసారి రెస్టారెంట్‌కు వెళ్లిన రోజులను అమితాబ్ తాజాగా గుర్తుచేసుకున్నారు. సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్న అమితాబ్ బచ్చన్ ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించే 'కౌన్ బనేగా కరోడ్పతి'లో కెరీర్ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్నారు. తన మొదటి సంపాదనతో తల్లిదండ్రులను ఓ రెస్టరెంట్‌కి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమానికి ఓ కంటెస్టెంట్ తల్లిదండ్రులతో వచ్చారు. వారిని చూసిన బిగ్ బీ తన అమ్మానాన్నలను గుర్తుచేసుకున్నారు. "నేను మా తల్లిదండ్రులను తీసుకొని రెస్టారెంట్‌కు వెళ్లిన రోజును జీవితంలో మర్చిపోలేను. నా మొదటి సంపాదనతో మేం దిల్లీలోని మోతీ మహల్‌కు వెళ్లాం. చాలా భయంవేసింది. పెద్ద రెస్టారెంట్లకు సంపన్నులు, ప్రముఖులు వస్తుంటారు. వాళ్లు మమ్మల్ని ఎలా చూస్తారో.. వాళ్లు ధరించిన దుస్తులు ఎలా ఉంటాయో అని ఎన్నో ఆలోచనలు వచ్చాయి" అని గుర్తుచేసుకున్నారు.

# కొత్త గెటప్‌లో సత్యదేవ్



టాలీవుడ్‌లో వెర్సటైల్ ఆర్టిస్టుగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు సత్యదేవ్. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ పాత్రలను తనదైన రీతిలో పర్ఫార్మ్ చేసి ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ఇక సత్యదేవ్ నుంచి రాబోతున్న లేటెస్ట్ చిత్రం 'రావు బహదూర్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. దర్శకుడు వెంకటేష్ మహా డైరెక్ట్ చేస్తున్న సినిమా కావడంతో మూవీపై అంచనాలు క్రియేటయ్యాయి. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సత్యదేవ్ అందరినీ స్టన్ చేశాడు. ఈ సినిమాను మహేష్‌బాబు హోం బ్యానర్ ప్రజెంట్ చేస్తుండటం మరో విశేషం. అయితే, మహేష్‌బాబు హోం బ్యానర్ నుంచి వచ్చే సినిమాలకు మంచి క్రేజ్ ఉంటుంది. గతంలో హీరో అడివి శేష్ నటించిన 'మేజర్' చిత్రాన్ని మహేష్ బాబు ప్రొడ్యూస్ చేశాడు. ఆ సినిమాను మహేష్ తన భుజాలపై వేసుకుని ప్రమోట్ చేశాడు. దీంతో ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు సత్యదేవ్ నటిస్తున్న సినిమానూ మహేష్ ప్రజెంట్ చేస్తుండటంతో ఈ సినిమాను కూడా ఆయన ప్రమోట్ చేయడం ఖాయమని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.